నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
బుధవారం | అక్టోబర్11, 2023 | www.navatelangana.com

సామ మోహన్‌రెడ్డి వర్ధంతి

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో సామ మోహన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మెట్టు నరసింహ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల పట్ల అంకితభావంతో ప్రజల కోసం నిత్యం పరితపించే వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిట్టంపల్లి సర్పంచ్ వీసం బాబు, సామ రాంరెడ్డి, సామ మల్లారెడ్డి, నరేష్ రెడ్డి, సీతారాం రెడ్డి, పొలగోని నరసింహ, బొమ్మ గోని పాండు సింగిరెడ్డి గోపిరెడ్డి, తుమ్మల వెంకటరెడ్డి, సిద్ధ గొని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే నోముల భగత్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండలంలోని వివిధ గ్రామాల కు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండల కేంద్రం సంటర్లో ఎమ్మెల్యే నోముల భగత్ జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిడిగం నాగయ్య కేక్ కట్ చేశారు.బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే నోముల భగత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపడానికి మండల కేంద్రం నుండి వందల సంఖ్యలో బైకు ర్యాలతో హాలియాకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ బి ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు కేతవత్ బిక్ష్యా నాయక్ ,పాక్స్ వైస్ చైర్మెన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి ,మండల మహిళా అధ్యక్షురాలు జంగాల లక్ష్మమ్మ ,మండలపార్టీ ప్రధానకార్యదర్శి పోతుగంటి తిరుమల్, మండ రైతు అధ్యక్షులు పెద్దిరాజు ,యూత్ అధ్యక్షులు రమేష్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు శాగం అంజిరెడ్డి, సర్పంచ్ లు స్వామి నాయక్ ,దేవుడు , ఎంటిసిలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేద రైతులకు వెంటనే పంట రుణాలివ్వాలి

- **రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండా శ్రీశైలం**

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రభుత్వ భూములు కలిగిన పేద రైతులకు, వారితోపాటు రుణమాఫీ అయిన రైతులకు, తిరిగి పంట రుణాలు ఇవ్వాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండా శ్రీశైలం అన్నారు. పేద రైతులకు పంట రుణాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ అసైన్డ్, ఇనాం భూములకు గత ప్రభుత్వ హయాంలో పంట రుణాలు ఇచ్చేవారని, జిల్లాలోని వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకులు సర్వీస్ ఏరియా కింద ఉన్న గ్రామాలలోని సన్న, చిన్న కారు రైతులకు పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం నేడు రుణమాఫీని రైతు ఖాతాలోజమ చేసిన సందర్భంగా సొంతపట్టా భూములకే తిరిగి పంట రుణాలు ఇస్తున్నారన్నారు. ప్రభుత్వం అసైన్డ్, ఇనాం భూములు కలిగిన పేద రైతులకుతిరిగి పంట రుణం ఇవ్వకుండా, బ్యాంకర్లు నిరాకరిస్తున్నారని పేర్కొన్నారు. కావున రైతులకు, ప్రభుత్వం భూమి కలిగిన పేద రైతులకు రుణమాఫీ చేసి, తిరిగి పంట రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణాలు ఇవ్వాలని కోరుతూ కలెక్టర్‌తో పాటు జిల్లా సహకార బ్యాంకు సీఈఓ కు వినతిపత్రం ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి, నాయకులు సయ్యద్ హాశం,కందాల ప్రమీల, ఐత రాజు నరసింహ, డి. అశోక్ రెడ్డి, వృత్తి సంఘాల నాయకులు ధనంజయగౌడ్, రైతు సంఘం నాయకులు బల్లెం స్వామి తదితరులు పాల్గొన్నారు

సాగర్‌లో భారీగా గంజాయి పట్టివేత

- ముగ్గురు అరెస్ట్
- 50 కేజీల గంజాయి ,రెండు సెల్ ఫోన్ స్వాధీనం
- గంజాయి విలువ సుమారు 12లక్షలా50 వేలు



నవతెలంగాణ-నల్లగొండడెస్క్

నాగార్జునసాగర్ పోలీసుల తనిఖీలో భారీగా గంజాయిని మంగళవారం పట్టుకున్నారు. గంజాయిని తరలిస్తున్న ముగ్గుర్ని అరెస్టు చేసి 50కిలోల గంజాయిని, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసున్నారు. మంగళవారం నాగార్జునసాగర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సాగర్‌సర్కిల్ సీఐ బిసన్న వివరాలు వెల్లడించారు. గంజాయి తరలిస్తున్నట్లు పక్క సమాచారం తో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా నాగార్జునసాగర్ బార్డర్ చెక్‌పోస్ట్ వద్ద మహారాష్ట్రకు చెందిన ముగ్గురు వ్యక్తులు చౌదరి రుక్మిణి ,ఉమాకాంత్ ,అరాబజ్ ఖాన్ అనుమానస్పదంగా నడుచుకుంటూ పైలాన్ వైపు వెళ్తున్నారు. చెక్‌పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసులు వారిని ఆపి ప్రశ్నించడానికి ప్రయత్నించగా వారు అక్కడి నుండి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే పోలీసులు సిబ్బంది వారిని పట్టుకొని చెక్ చేయగా వారి వద్ద మూడు బ్యాగులలో సుమారు 50 కేజీల విలువగల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పంచనామా నిర్వహించి వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు ఈ నెల 7న మహారాష్ట్ర నుంచి బయలుదేరి గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో పశ్చిమగోదావరి జిల్లాలోని యలమంచిలికి వెళ్లారు. అక్కడ గుర్తు తెలియని వ్యక్తుల దగ్గర గంజాయి కొనుగోలు చేసి దానిని ఆర్టీసీ బస్సుల ద్వారా మాచర్ల వరకు రావడం జరిగిందని తెలిపారు. మంగళవారం ఉదయం పోలీసులు ఎవరు ఉండరని ఉద్దేశంతో బ్రిడ్జిపై నుండి పైలాన్ కాలనీ వైపుకు నడుచుకుంటూ వస్తుండగా బార్డర్ చెక్ పోస్ట్ వద్ద స్థానిక ఎస్సై సంపత్ గౌడ్, ఎస్ఐ ప్రేమ్ కుమార్, కానిస్టేబుల్స్ జావీద్, రామకోటి, హెచ్‌డీ ప్రభు, నరసింహ, మజీద్ ,సత్యవతి వీరిని పట్టుకున్నారు.ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఎంతో చాకచక్యంగా వ్యవహరించి గంజాయి ముఠాను పట్టుకున్న సిఐ బిసన్న, ఎస్సై సంపత్ ,సిబ్బందిని నలగొండ ఎస్పీ అపూర్వరావు ,మిర్యాలగూడ డీఎస్పీ వెంకటగిరి అభినందించారు.

సీపీఐ(ఎం)సీనియర్ నాయకుడు బాల నర్సయ్య మృతి

నవతెలంగాణ-కేతెపల్లి



కేతేపల్లి మండలంలోని చీకటి గూడెం గ్రామంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు వెంబడి బాల నరసయ్య (88) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు . అతని భౌతిక దేహానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల ఎర్ర జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కందాల ప్రమీల మాట్లాడుతూ బాలనర్సయ్య గారు తన జీవించి ఉన్నంతకాలం తను నమ్మినటువంటి సిద్ధాంతాన్ని వీడకుండా ఎర్రజెండా ఆధ్వర్యంలో జరిగే ప్రజా పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నటువంటి వ్యక్తి అని అన్నారు బాల నరసయ్య మృతి గ్రామంలో పార్టీకి తీరని లోటన్నారు. వారి ఆశయాని ముందుకు తీసుకపోవడం కోసం గ్రామంలోని కార్యకర్తలు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ సీనియర్ నాయకులు బోళ్ళ నరసింహారెడ్డి ,పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చినవెంకులు మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య ,నాయకులు కోట లింగయ్య చౌగోని నాగయ్య ,వెంబడి లింగయ్య, సాదె నాగయ్య ,సాదె యాదయ్య, వడ్డే నారాయణ, వడ్డే యేసు పాల్గొన్నారు.

జిల్లా ఏర్పాటు అంశం పార్టీల మేనిఫెస్టోలో చేర్చాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



నవంబర్ నెలలో జరగనున్న రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో పోటీ చేయనున్న ప్రధాన రాజకీయపార్టీలు ఆయా పార్టీలు ప్రకటించనున్న మేనిఫెస్టోలలో మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు అంశం ప్రధాన అంశంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్ళ పల్లి రవి,డాక్టరు రాజు, మాలోత్ దశరథ్ నాయక్, మారం శ్రీనివాస్,కోలా సైదులు, దాసరాజు జయరాజు డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం విలేకర్లతో మాట్లాడుతూ ఏ మాత్రం మిర్యాలగూడ ప్రాంతంపై అభిమానం,చిత్తశుద్ధి ఉంటే మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు అయ్యేలా పార్టీలపై ఒత్తిడి తేవాలని కోరారు. రాష్ట్రంలో అతి చిన్న పట్టణాలు, నియోజకవర్గాలు జిల్లాలుగా ఏర్పడి అభివృద్ధి చెందిన విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. మిర్యాలగూడ ప్రాంతంలోని ప్రధాన పార్టీల నాయకుల నిర్లక్ష్యం వల్లనే జిల్లా ఏర్పడలేదని అంశాన్ని గుర్తుంచుకోవాలని కోరారు.ప్రజలు జిల్లా ఏర్పాటు విషయంలో ప్రధాన పార్టీలు అవలంబించిన తీరును చూసి అసహించుకుంటున్నరన్నారు. జిల్లా ఏర్పాటు అంశం పార్టీల మేనిఫెస్టోలో చేర్చకపోతే ఆయా పార్టీలను ఓడించాలని సాధన సమితి తరుపున ప్రచారం చేస్తామని హెచ్చరించారు. జిల్లా ఏర్పాటు కోసం సాధన సమితి అధ్వర్యంలో ఏడాదిన్నర కాలంనుండి ఉద్యమం చేస్తున్న పట్టించుకొని పార్టీలు వున్నాయని వాటిపై ప్రజలు నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. ఈనెల ఒకటి నుండి చేపట్టిన రిలే నిరాహారదీక్షలు ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఎన్నికల అధికారులు, పోలిసుల సూచనల మేరకు తాత్కాలికంగా వాయిదా వేశామని జిల్లా ఏర్పడే వరకు ఉద్యమం ఆపే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. జిల్లా ఏర్పాటు ఉద్యమానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు. విలేకర్ల సమావేశంలో జోసెఫ్, బంటు కవిత, శేషు, దుర్గా ప్రసాద్,నీలా మోహన్ రావు, ప్రసాద్ రావు, మాణిక్యం,నగేష్, మాద్దుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాలువల ద్వారా నీటిని అక్రమంగా మళ్లిస్తే ఊరుకోం



నవతెలంగాణ - చండూరు

చండూరు మండల పరిధిలోని పడమటి తాళ్ల గ్రామపంచాయతీలో గల , వ్యవసాయ అవసరాల కోసం కట్టిన చెక్ డ్యాం పైభాగం నుండి కాలువల ద్వారా ,జిల్లా ఈ పేట చెరువు , లోకి రేగట్టె గ్రామానికి కాలువల ద్వారా నీటిని తరలిస్తే ఊరుకోమని పడమటి తాళ్ల గ్రామపంచాయతీ, ప్రజలు, దుబ్బ గూడెం గ్రామపంచాయతీ ప్రజలు, ఉడతలపల్లి గ్రామపంచాయతీ ప్రజలు హెచ్చరించారు. మునుగోడు నియోజకవర్గం లో గల పడమటి తాళ్ల గ్రామంలో ఉన్న చెక్ డాం, నుండి నీటిని తరలించాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని ఇట్టి ప్రయత్నాన్ని తక్షణమే ఆపివేయాలని లేకుంటే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు, నల్లగొండ ఎమ్మెల్యే వచ్చి మునుగో డు నియోజకవర్గంలోని పడమటి తాళ్ల గ్రామంలో గల చెక్ డాం వద్ద కొబ్బరికాయ కొట్టి, కాలువ పనులు ప్రారంభించారని, తక్షణమే సంబంధిత అధికారులు , స్పందించి జెసిబి సహాయంతో నడిచే పనులను నిలిపివేయాలని కోరారు. తక్షణమే నల్లగొండ ఎమ్మెల్యే స్పందించి పనులు రద్దు పరచాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కావలి ఆంజనేయులు, జిల్లా రాజీవ్,కావలి యాదగిరి, సింగం కృష్ణ , సోము యాదయ్య, రంగయ్య, కారింగు అంజయ్య.. కావలి సురేష్, గునగొని. దుర్గయ్య, జక్రర్తి లక్ష్మయ్య, గుండగోని .శ్రీను,, జిల్లా సత్తయ్య, జిల్లా వెంకటేశం, జక్కర్తి నరసింహ , జిల్లా నరసింహ ,తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అపన్నహస్తం సీఎం సహాయనిధి



నవతెలంగాణ -చింతపల్లి

పేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు ఆపన్న హస్తం ముఖ్యమంత్రి కేసీఆర్ అని తీదేడు గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి అన్నారు. తీదేడు గ్రామానికి చెందిన శివర్ల అంజయ్యకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే గౌరవ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు 2,50,000 మంగళవారం బాధిత కుటుంబ సభ్యులకు గ్రామ బీఆర్ఎస్ నాయకులు అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....పేద ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి, రైతు విభాగం అధ్యక్షులు మద్రు రామారావు, సొసైటీ డైరెక్టర్ తిరుమణి పాపయ్య,నాయకులు ఉలుపాల పురుషోత్తం రెడ్డి, కాయితి బచ్చిరెడ్డి,శివర్ల కృష్ణ యాదవ్, పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడిని జయించి విజయ పథంలో ముందుకు సాగాలి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఒత్తిడిని జయించి విద్యార్థులు విజయ పదంలో ముందుకు సాగాలని ప్రభుత్వ వైద్య కళాశాల అధ్యాపకులు ఆచార్య సిహెచ్ .రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, సహాయం కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మన సామాజిక ఆర్థిక, రాజకీయ సాంకేతిక, ప్రకృతి వైపరీత్యాల రీత్యా అనేక సంక్లిష్టతల మధ్య జీవిస్తూ, అనేక మానసిక రుగ్మతల బారిన పడుతున్నామన్నారు. నేటి యువతరం ఒత్తిడిని అధిగమించలేక, భవిష్యత్తుపై స్పష్టత కరువై, అనేక రుగ్మతల బారిన పడుతున్నారన్నారు. యువత మత్తు పదార్థాలతో పాటు, సెల్‌ఫోన్ అడిక్షన్ నేటి యువతలో సర్వసాధారణమైందన్నారు. స్వీయ క్రమశిక్షణ, వ్యాయామం, ఆత్మవిశ్వాసం, సత్ సాంగత్యం, యోగ మెడిటేషన్ ద్వారా జీవితాన్ని మలుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ సెల్ డైరెక్టర్ డా అంజిరెడ్డి, ఐక్యు ఏసి డైరెక్టర్ డా కౌతా శ్రీదేవి, ప్రిన్సిపాల్ ఆచార్య అన్నపూర్ణ, సహాయం కౌన్సిలింగ్ సెంటర్ కోఆర్డినేటర్ డా శ్వేత, డా లక్ష్మీ ప్రభ, డా ఎమ్ రామచందర్ గౌడ్, డా వై ప్రశాంతి, డా మచ్చేందర్, డా రమావత్ మురళి, డా వై శ్రీనివాసరెడ్డి, డా ఒగ్గు సైదులు, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఎస్‌పీఎఫ్ కానిస్టేబుల్ మృతి

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్



గుర్తుతెలియని వాహనం ఢీకొని ఎస్‌పీఎఫ్ కానిస్టేబుల్ మధు మృతి చెందిన ఘటన నిడమనూరు మండలం వెంకటాపురం సమీపంలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...నాగార్జునసాగర్ డ్యామ్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న మధు సోమవారం నల్గొండ నుండి సాగర్ కు ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో నిడమనూర్ మండలం వెంకటాపురం స్టేజి వద్దకు రాగానే గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టు మార్టం నిమిత్తం కమలా నెహ్రూ దవాఖానకు తరలించి అనంతరం మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నివాళులర్పించిన డ్యామ్ ఎస్‌పీఎఫ్ ఆర్.ఐ భాస్కర్ రెడ్డి

ఎస్‌పీఎఓ కానిస్టేబుల్ మధు పార్థవ దేహానికి డ్యాం ఎస్పీఎఫ్ ఆర్.ఐ భాస్కర్ రెడ్డి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభుత్వం నుంచి దహన సంస్కారాల నిమిత్తం 20,000 రూపాయల నగదును వారి కుటుంబ సభ్యులకి అందజేశారు.

చర్లపల్లిలో సర్వీస్ రోడ్డు నిర్మాణం చేయాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య**

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



చర్లపల్లిలో అద్దంకి రహదారి వెంట సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తి చేయక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే సర్వీస్ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆ పార్టీ 14,15,16 వార్డుల శాఖ సమావేశం చర్లపల్లి లో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ అభివృద్ధి అంటే ప్రధాన రహదారులు కాదని అంతర్గత రోడ్ల నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అధికార పార్టీ కార్యకర్తలకు తప్ప పేదలకు అందే పరిస్థితి లేదని ఆరోపించారు. అర్హత కలిగిన పేదలను గుర్తించి గృహలక్ష్మి, బీసీ బందు, దళిత బంధు, మైనారిటీ బందు పథకాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ, శాఖ కార్యదర్శి పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, కాసర్ల గౌతమ్ రెడ్డి, రాపోలు చంద్రయ్య, ఎండి. సలీమ్,, గౌరీదేవి మధు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

మునుగోడులో బీజేపీ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డినే

నవతెలంగాణ-నాంపల్లి

మునుగోడు నియోజకవర్గం నుండి బీజేపీ అభ్యర్థిగానే మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోటీ చేయడం జరుగుతుందని నాంపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు పూల వెంకటయ్య స్పష్టం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాజగోపాల్ రెడ్డి పార్టీ మారుతున్నారని, వేరే నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నారని వస్తున్న రకరకాల వదంతులలో వాస్తవం లేదని, ఆయన బీజేపీ అభ్యర్థిగానే మునుగోడు నియోజకవర్గం నుండే పోటీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కోశాధికారి పానుగంటి మహేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, సోషల్ మీడియా, ఐటి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదేపాక నాగరాజు, పూల యాదగిరి, కామిశెట్టి నాగరాజు, జాన్ తండా ఉపసర్పంచ్ రవి నాయక్, మెగావత్ గోపాల్, సర్దార్, నాగ, ముదిగొండ యాదయ్య వెంకట్, పోలగోని శ్రీకాంత్ పాల్గొన్నారు.

పైళ్ల సుభాషిణి రెడ్డికి డాక్టరేట్

నవతెలంగాణ- నకిరేకల్



నకిరేకల్ పట్టణానికి చెందిన పైళ్ల సుభాషిని రెడ్డికి తిరుపతి పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది. ఎడ్యుకేషనల్ డిపార్ట్మెంట్ యాటిట్యూడ్ టువార్డ్స్ సబ్జెక్ట్ ఓరియెంటెడ్ ప్రాక్టీసెస్ ఇన్ మ్యాథమెటిక్స్ ఇన్ రిలేషన్ టు అచీవ్మెంట్ ఎమాంగ్ 8 వ అండ్ 9వతరగతుల విద్యార్థులు అనే అంశంపై ప్రొఫెసర్ టంగుటూరి శిరీష ఆధ్వర్యంలో పీహెచ్‌డీ చేసింది.విద్యా రంగంలో ఉత్తమ సేవలతో పాటు లయన్ సభ్యురాలిగా, ఒక డైటీషియన్ గా, న్యూట్రీశ్యనిస్ట్‌గా ఎంతో మందికి సేవలందిస్తున్నారు. సుభాషినిరెడ్డి ప్రస్తుతం నల్గొండ ప్రభుత్వ బీఈడీ కళాశాలలో పనిచేస్తుంది. డాక్టరేట్ వచ్చిన సందర్భంగా పలువురు అభినందించారు.

ముదిరాజులు పార్టీలకతీతంగా హాజరు కావాలి

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు నియోజకవర్గ ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం ను నిర్వహించుట కొరకు రేపు జిల్లా కేంద్రంలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసే ముదిరాజుల ముఖ్య కార్యకర్తల సమావేశం కు పార్టీలకతీతంగా హాజరుకావాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్ల సోమ మల్లయ్య ముదిరాజ్ మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన కోరారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంగం లో జరగబోయేే ఆత్మీయ సమ్మేళనం కు నూతన సన్నాహక కమిటీ ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు ఈ సమావేశంలో పందిరి శ్రీనివాస్ ముదిరాజ్, కావలి ఆంజనేయులు ముదిరాజ్, ఈటెల వెంకటేశ్వర్లు ముదిరాజ్, నారబోయిన రవి ముదిరాజ్, బోళ్ల వెంకట్ ముదిరాజ్, లోకనబోయిన రమణ ముదిరాజ్, నాశ బోయిన వెంకటేశ్వర్లు ముదిరాజ్, సంగెపు సురేష్ ముదిరాజ్, కట్టా సుధాకర్ ముదిరాజ్, పందిరి దినేష్ కుమార్ ముదిరాజ్, తలారి యాదగిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మునగాల కాశమ్మ అనారోగ్యంతో మంగళవారం మరణించింది. ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పగడాల సైదులు యాదవ్ ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు.తక్షణ ఖర్చుల నిమిత్తం రూ.10 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగంగా గ్రామంలో ఎలాంటి కార్యక్రమాలకైనా తనవంతుగా ఆర్థిక సాయం చేయడానికి ఎల్లప్పుడూ ముందుంటానని ఆయన తెలిపారు. వారి వెంట నాంపల్లి రాజశేఖర్, పాతనబోయిన సురేష్,అనుముల మహేష్, హమాలీ కార్మికులు చిన్న కోటేష్, నాంపల్లి సైదులు, ఉపేందర్, పిట్టల మధు, మునగాల చిన్న రంగయ్య, అంగోత్ భాష, సైదులు పాల్గొన్నారు.

ఐదు లీటర్ల సారా పట్టివేత



నవతెలంగాణ-మర్రిగూడ

ఐదులీటర్ల నాటుసారాను పట్టుకున్నట్టు ఎస్ఐ కె.రంగారెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం... మర్రిగూడ మండలం సరంపేట తండా శివారులోని పంతు నాయక్ వ్యవసాయ పొలాల్లో మంగళవారం విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. అక్రమంగా తయారు చేస్తున్న ఐదు లీటర్ల నాటుసారాను పట్టుకున్నారు. పంతు నాయక్ పై కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు.

మండల వ్యవసాయ అధికారిగా షేక్ జావేద్

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల మండల వ్యవసాయ అధికారిగా షేక్ జావీద్ సోమవారం నాడు పదవీ బాధ్యతలు చేపట్టారు. చింతలపాలెం మండలం మేళ్లచెరువులో పనిచేస్తున్న ఇతను సాధారణ బదిలీలో భాగంగా ఇక్కడికి రావడం జరిగింది.ఇంతకు ముందు ఇక్కడ పనిచేసిన వ్యవసాయాధికారి పి. వీరభద్రరావు దీర్ఘకాలిక సెలవులపై వెళ్లడంతో సంవత్సరన్నర కాలంగా ఇంచార్జిల పర్యవేక్షణలో మండల వ్యవసాయాధికారి కార్యాలయం కొనసాగుతుంది. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారికి తోడ్పాటు అందిస్తానన్నారు.

అయోమయంలో వీఆర్ఏలు

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలకేంద్రంలోని అశాస్త్రీయంగా వీఆర్ఏలు సర్దుబాటు మూలన వారు పరిస్థితి 'ముందుకు పోతే నొయ్యి, వెనక్కి పోతే గొయ్యి' అన్నట్టుగా ఉందని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్‌కె.యాకూబ్ అన్నారు.మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడారు.ఇప్పటికే కోర్టులో మరి కేసులు మూలాన వేతనాలు రాక ఎన్నో ఇబ్బందులు పడతున్నారన్నారు.ప్రభుత్వం రెవెన్యూ శాఖలో తీసుకున్న చర్యలు ఇప్పటికి కొలిక్కి రాకపోవడం మూలాన వీఆర్ఏలు వ్యవస్థ రద్దు, వీఆర్ఏలు, నిర్ణయం గ్రామాలలో పరిపాలన, విధుల నిర్వహణల ద్వారా అస్తవ్యస్తంగా మారిందని తెలిపారు. ఇప్పటికే సర్దుబాటు పేరుతో ప్రభుత్వం చేపట్టిన విధానం సరి కాదన్నారు. ఈకార్యక్రమంలో పిచ్చమ్మ, మని, వీరబాబు, శ్రీను, నర్సయ్య, రామయ్య, అనిల్, రంజిత్, పుల్లయ్య, వీరబాబు పాల్గొన్నారు.



'డబుల్' ఇళ్ల పంపిణీ నిలిపివేయాలని ధర్నా

నవతెలంగాణ-నాగారం



మండలపరిధిలోని డీ-కొత్తపల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీని నిలిపివేయాలని మంగళవారం సూర్యాపేట-జనగాం ప్రధాని రహదారిపై పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు.సర్పంచ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ డబుల్ బెడ్రూంలో పంపిణీలు నిజమైన అర్హులకు అన్యాయం వాటిల్లిందన్నారు.కూడు.. గూడు లేని నిరుపేదలను వదిలేసి ఇళ్లు,భూమి ఉన్నవారినే ఎంపిక చేయడం బాధాకరమైన విషయమన్నారు.ఎలక్షన్ నోటిఫికేషన్ వెలువడిన తర్వాత డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ చేయడం రాజ్యాంగవిరుద్ధమన్నారు. దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి పథకాలలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. అనంతరం తహసీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కొండ మల్లేశ్, గైగుల లింగయ్య ,దందోలు వెంకటనర్సు, ఉప్పలయ్య, మోదాలవిజయ్, ప్రకాష్,వెంకన్న, రాజు, కిరణ్, బద్రి,ఏకస్వామి, అమృతం, ముత్తయ్య, వెంకన్న, లింగస్వామి పాల్గొన్నారు.

నాగటి నారాయణ సేవలు మరువలేనిది

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు

నవతెలంగాణ-సూర్యాపేట

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంతో పాటు ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించడంలో నాగటి నారాయణ చేసిన కృషి మరువలేనిదని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్ రాములు అన్నారు.మంగళవారం



స్థానిక టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన ఆ సంఘం పూర్వ రాష్ట్ర అధ్యక్షులు నాగటి నారాయణ ప్రథమ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా,ప్రధాన కార్యదర్శిగా 13 ఏండ్లపాటు ఉపాధ్యాయ రంగంలోని వివిధ సమస్యలను గుర్తించి అనేక ఉద్యమాలు నిర్వహించారు. అప్రెంటిస్ ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించడంలో, టైం స్కేల్ సాధనలో చేసిన ఉద్యమాలు ఉపాధ్యాయ రంగం మరువలేనిదని కొనియాడారు.తెలంగాణ రాష్ట్రంలో పేరెంట్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి తద్వారా విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేశారని తెలిపారు. జిల్లా అధ్యక్షులు కె.సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జే.యాకయ్య, ఉపాధ్యక్షులు అరుణ, భారతి, కోశాధికారి జి.వెంకటయ్య, జిల్లా కార్యదర్శులు సీహెచ్.వీరారెడ్డి,ఎం.వెంకన్న, బి.పాపిరెడ్డి, బి.ఆడం, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సీహెచ్.రమేశ్, వీఓటీటీ జిల్లా కన్వీనర్ బి.లాలు, సోషల్ మీడియా కన్వీనర్ డి.శ్రీనివాసచారి, వివిధ మండలాల బాధ్యులు బి.ఆనంద్, బి.రమేష్,ఆర్.రమేష్, ఏ.సీనయ్య ,ఎన్.సైదా, పి.నర్సయ్య, కె.వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

సాగర్ నీటి విడుదల పట్ల రైతుల హర్షం

- పూలతో స్వాగతం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోరిక మేరకు సాగర్ నీటిని విడుదల చేయడం పట్ల మంగళవారం స్థానిక ముత్యాల బ్రాంచి పెద్ద కాలువ వద్దకు రైతులు చేరుకొని హర్షం వ్యక్తం చేస్తూ పూలతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండ అమర్ మాట్లాడారు.సాగర్ ఆయకట్టు పరిధిలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్‌లో నాటేసిన వరి పంటలు ఎండిపోతున్నాయన్నారు.ప్రభుత్వం దృష్టికి మంత్రి జగదీశ్‌రెడ్డి, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తీసుకెళ్లగా వెంటనే సీఎం కేసీఆర్ స్పందించి నీటి విడుదలకు ఆదేశాలిచ్చారన్నారు.దీంతో పంటలకు ఎంతో మేలు చేశారని తెలిపారు.సకాలంలో సాగర్ నీటిని కాలువలకు విడుదల చేయడంతో పంటలు ఎండిపోకుండా రైతులకు ఎంతో మేలు జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గిన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, గుండా రాంరెడ్డి, ముక్కంటి శీలం సైదులు, నారబోయిన నర్సింహారావు, గోలపూడి చంటి, నాగరాజు పాల్గొన్నారు.

మోడల్ నర్సరీలను తయారు చేయాలి

- అడిషనల్ కలెక్టర్ ప్రియాంక

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలంలోని ప్రతి పంచాయతీలో మోడల్ నర్సరీలను తయారు చేయాలని అడిషనల్ కలెక్టర్ ప్రియాంక అన్నారు.మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో మంగళవారం జరిగిన రివ్యూ మీటింగ్‌లో ఆమె మాట్లాడారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో అందరూ అధికారులు ఎన్నికలపై అవగాహన కల్పించాలని, పంచాయతీ స్థాయిలో కార్యదర్శులు సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ సుందరి కిరణ్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి రాంపతినాయక్, ఇంచార్జి ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, ఏపీవో రవి, అటవీ శాఖ అధికారి గోవర్ధన్, ఈసీ ఏకస్వామి, అన్ని గ్రామాల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ఇసుకఅక్రమ రవాణా

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-తిరుమలగిరి



సంబంధిత అధికారుల పర్యవేక్షణాలోపం నిర్లక్ష్యం మూలంగా తిరుమలగిరి మున్సిపల్‌పరిధిలోని అనంతారం, తాటిపాముల,నందాపురం గ్రామాల నుండి రాత్రి వేళలో జోరుగా ఇసుక రవాణా జరుగుతున్నా వాటికి అడ్డుకట్ట వేయడంలో సంబంధిత అధికారులు పూర్తిగా విఫలమయ్యారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం గ్రామాల పరిధిలో ఉన్న వాగు వంకల నుండి ఇసుక రవాణాను చేయవద్దని ఆదేశాలు ఉన్నప్పటికీ తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని కొంతకాలంగా బిక్కేరు వాగు నుండి ఇసుకను తరలిస్తున్న తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. పూర్తిగా మామూళ్ల మత్తులో మునిగిపోయిన అధికార యంత్రాంగం విచ్చలవిడిగా రాత్రి వేళలో మున్సిపల్‌కేంద్రం నుండి ట్రాక్టర్లతో తరలిస్తున్నప్పటికీ కూడా పట్టించుకోకుండా అలసత్వం వహిస్తున్నారనే ఆరోపణ వినిపిస్తున్నాయి. మున్సిపల్ కేంద్రంలో రాత్రి వేళలో పోలీస్ పెట్రోలింగ్ ఉన్నప్పటికి కూడా వారి కనుసన్నల్లోనే ఇసుక రవాణా జరుగుతున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ యంత్రాంగం ఇసుకను తరలించకుండా అడ్డుకట్ట వేయడంలో విఫలం కావడంతోపాటు మాముళ్ళ మత్తులో మునిగిపోయారనే ఆరోపణ లువినిపిస్తున్నాయి.ప్రతిరోజు తహసీల్దార్ కార్యాలయం ముందు నుండే ట్రాక్టర్లు తరలివెళ్తున్న వారిపై కేసులు నమోదు చేయడంలో విఫలమయ్యారని తెలుస్తుంది.కొంతమంది కిందిస్థాయి అధికారులు ఇసుక వ్యాపారుల నుండి రోజువారి మామూళ్లను స్వీకరిస్తూ చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు.ఇసుకను తరలించడం మూలంగా ఆయా గ్రామాల్లో రాత్రివేళ ఘర్షణ జరుగుతున్నాయని పలువురు తెలిపారు. ఇసుక ట్రాక్టర్లు గ్రామాల్లో అతివేగంగా వెళ్లడం మూలంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని చెప్పారు.ఇసుక తరలించడం మూలంగా భూగర్భజలాలు అడుగంటి పోయి రైతులు వేసిన పంటలతో పాటు బోర్లు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని అనంతారం, తాటిపాముల గ్రామాల నుండి జరుగుతున్న ఇసుక రవాణాను నిలిపివేయాలని మండలప్రజలు కోరుతున్నారు.లేని పక్షంలో ఆందోళన చేస్తావని పలువు రైతులు హెచ్చరించారు.

యథేచ్ఛగా ఇటుకబట్టీలు

- అనుమతి లేకున్నా జోరుగా వ్యాపారం

నవతెలంగాణ-తిరుమలగిరి



ప్రస్తుత రాకెట్ యుగంలో ప్రతి ఒక్కరూ రకరకాల డిజైన్లతో చక్కటి గృహ నిర్మాణాలు తయారు చేస్తున్నారు అలాంటి నిర్మాణాలకు ఇటుకలు ప్రధాన భూమిక పోషిస్తాయి. దీనిని ఆసరాగా చేసుకుని దొడ్డిదారిలో తిరుమలగిరి మండలం మొర్రికుంటతండా పంచాయితీలో తండా వెళ్లే ప్రధాన దారికి కుడి వైపున ఇటుక బట్టీలు వెలిశాయి. నిబంధనలకు విరుద్ధంగా తమ వ్యాపారాలను మూడు పూవులు ఆరు కాయలుగా విస్తరించుకుంటున్నారు.పంచాయతీ అనుమతులు లేకుండా రాకుండా ఇటుక బట్టి నిర్మాణాలు జోరుగా కొనసాగిస్తున్నారు. అధికారులు స్పందించి అక్రమ, అనుమతి లేని ఇటిక బట్టీలపై చర్యలు తీసుకోవాలని మొర్రికుంట తండా ప్రజలు కోరుతున్నారు.1500 మంది జీవిస్తున్న ఈ తండాలో ఊర్లోకి వచ్చే ఈ రోడ్డులో అనుమతి లేని ఇటుక బట్టి నిర్మించడం వల్ల వాటి నుండి వెలువడే పొగ ఎక్కువగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతోందని, కరోనా వైరస్ ఊపిరితిత్తుల మీద ప్రభావం చూపిస్తుందని ఊపిరితిత్తులు కాపాడుకోవడానికి కాలుష్యం నుండి దూరంగా ఉండాలని సైంటిస్టులు డాక్టర్లు నెత్తి నోరు కొట్టుకుంటుంటే ఇవేమీ పట్టని వ్యాపారస్తులు జనావాసాల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, కనుక తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ నాయకులు, రైతు లచ్చిరామ్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి ఇర్ఫాన్ వివరణ కోరగా ఇటుక బట్టి యజమానులకు ఒకసారి నోటీసులు ఇచ్చిన స్పందనలేదని, మరోసారి నోటీసులు ఇస్తామని తెలిపారు.



అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద తనిఖీలు

- పరిశీలిస్తున్న జిల్లా ఎక్సైజ్ అధికారిణి అనిత

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని నల్లబండగూడెం అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పోలీసు సిబ్బంది ఎన్నికల సందర్భంగా ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.మంగళవారం జిల్లా ఎక్సైజ్ అధికారిణి అనిత వాహనాల తనిఖీలను పరిశీలించారు.ఎన్నికల సందర్భంగా నగదు రవాణాకు అడ్డుకట్ట వేయాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలని కోరారు.ఆమె వెంట పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నర్సరీని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-చివ్వెంల

చందుపట్ల గ్రామంలోని నర్సరీలో ఎర్రమట్టి,నల్లమట్టి, వర్మి కంపోస్టు మిక్సింగును మంగళవారం కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆకస్మికంగా సందర్శించారు. ఏపీఓ,ఈసీ, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,వనసేవకులతో నర్సరీల నిర్వహణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.గతేడాది నర్సరీల నిర్వహణ సూర్యాపేట జిల్లాలో సక్రమంగా జరగలేదన్నారు. మొలకెత్తిన విత్తనాల శాతం చాలా తక్కువగా ఉందన్నారు.ఈ ఏడాది అలా జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.నర్సరీల నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీల పాత్ర గణనీయమైనదన్నారు. నర్సరీల నిర్వహణలో 10శాతం గ్రీన్ బడ్జెట్ వినియోగించుకోవచ్చున్నారు. తాను ప్రతి మండలానికి ఇచ్చే రూపాయలు రెండు లక్షల నిధులతో ఎంపీడీవోలు టేకు స్టంప్స్ తెప్పించుకొని మండలంలోని అన్ని గ్రామాల రైతులకు పంపిణీ చేయాలన్నారు.పంచాయతీ కార్యదర్శులు రానున్న అసెంబ్లీ సాధారణ ఎన్నికల దృష్ట్యా తమతమ గ్రామాలలో పటిష్టంగా ఆదర్శ ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేయుటకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలోకి వచ్చే మోడల్‌కోడ్ ఆఫ్ కండక్ట్,ఫ్లయింగ్ స్క్వాడ్,వీడియో సర్వే లైన్స్ తదితర టీములకు పంచాయతీ కార్యదర్శులు పూర్తిగా సహకరించాలన్నారు.బాధ్యత రహితంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జి.వెంకటేశ్వర్లు, తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ లక్ష్మీ, ఎంపీఓ గోపి, ఏపీఓ నాగయ్య,ఈసీ జ్యోతి, టీఏలు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రప్రభుత్వం

- వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్



ఉపాధిహామీ చట్టాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రోజురోజుకు నిర్వీర్యం చేస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు విమర్శించారు. మంగళవారం ఆ సంఘం ఆత్మకూర్ (ఎస్) కమిటీ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి మల్సూర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ఉపాధి పనిని తీసివేయాలని అనేక చర్యలు చేపట్టిందన్నారు. దేశవ్యాప్తంగా పనిచేస్తున్న 15 కోట్ల కుటుంబాలలోని జాబ్ కార్డుదారులకు నగదు రహిత చెల్లింపులు పేరుతో కూలీల బ్యాంకు అకౌంటు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ పని జాబ్ కార్డు లను యాప్ ద్వారా అనుసంధానం చేయాలని రాష్ట్రాలకు డైరెక్షన్ వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న వేతనాలు చెల్లింపును ఆన్లైన్ పేమెంట్ పేరుతో కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకుందన్నారు. ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను హరించడమేనని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీల బీడు భూముల లెవలింగు, కాలవల నిర్మాణం, చౌడు భూములకు ఒండ్రు మట్టి తోలకం, పచ్చికబయళ్ల పెంపకం వంటి పనులను చిన్న, సన్నకారు రైతుల భూముల అభివృద్ధి పనులను పెట్టడానికి పాలకులు సిద్ధపడడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం,మండల ప్రధాన కార్యదర్శిబెల్లంకొండ వెంకటేశ్వర్లు,సీఐటీయూ మండల కన్వీనర్ యాతాకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్‌ఎస్‌లో రూ.1.85లక్షల నగదు స్వాధీనం

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

ఎలాంటి రశీదు లేకుండా 1.85లక్షల రూపాయలు నగదును తీసుకెళ్తున్న వ్యక్తి వద్దనుండి ఎన్నికల తనిఖీ అధికారి నరేందర్ పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు.ఎన్నికల కోడ్ తర్వాత వాహన తనిఖీలో భాగంగా మంగళవారం ఆత్మకూరుఎస్ మండలం నెమ్మికల్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా హుజూర్‌నగర్‌కు చెందిన కొప్పుల సైదులు కారులో తొర్రూరు నుండి నెమ్మికల్ హుజూర్‌నగర్‌కు వెళ్తుండగా రశీదులేకుండా ఉన్న రూ.1.85లక్షల రూపాయలు నగదును గుర్తించామన్నారు.ఎస్ఐ వెంకట్‌రెడ్డి సహకారంతో కలెక్టర్‌కు నగదును అందజేశామన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

- రూ.3.75 లక్షలు స్వాధీనం

నవతెలంగాణ-చివ్వెంల



జనరల్ ఎలక్షన్స్ 2023 దృష్ట్యామంగళవారం దురాజ్‌పల్లి జంక్షన్‌లో వాహనాలు తనిఖీ నిర్వహించారు. వాహనాల తనిఖీలో హైదరాబాద్ నుండి విజయవాడ వైపు వెళ్తున్న మూడు వేర్వేరు వాహనాల నుండి పత్రాలు లేనటువంటి రూ.3.75 లక్షలను స్వాధీనపరచుకొని ఫ్లయింగ్ స్క్వాడ్‌కు అప్పజెప్పారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ అశోక్‌రెడ్డి, ఎస్సై విష్ణు, ఎస్సై మధు, ఎంపీడీఓ లక్ష్మీ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల నిర్వహణపై అవగాహన

నవతెలంగాణ-మద్దిరాల



గ్రామ పంచాయతీ పరిధిలో హరితహారం, నర్సరీల పెంపకంపై కుంటపల్లిలో మంగళవారం మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ అవగాహన కల్పించారు.ప్రతి గ్రామంలో అధికారులు మొక్కలపెంపకం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సరోజ, ఎంపీఓ రాజేష్, ఏపీఓ వెంకన్న పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపల్ కేంద్రంలో బీజేపీ కార్యకర్త చీమల సోమయ్య కుమారుడు చీమలకుమార్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందారు.ఈ మేరకు మంగళవారం తుంగతుర్తి ఇన్‌చార్జి కడియంరామచంద్రయ్య కుమార్ చిత్రపటానికి పూలమాలలేసి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు, రెండో వార్డు కౌన్సిలర్ చిరబోయిన హనుమంతుయాదవ్, నాయకులు ఎలసోజు దీనదయాల్, మేడబోయిన యాదగిరి, సంతోష్‌నాయక్, మారబోయిన ఉప్పలయ్య, యాకస్వామి,సుభాష్ రెడ్డి, జ్యోతి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్‌లో స్థలం కేటాయించాలి

నవతెలంగాణ-సూర్యాపేట



నూతనంగా ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో స్థలం కేటాయించాలని గ్రామీణ ప్రాంత కూరగాయలు అమ్మే రైతులు డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక ఇంటిగ్రేటేడ్ మార్కెట్ ముందు నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు.పదేండ్లుగా కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనోపాధి పొందుతున్నామని తెలిపారు.ఇంటిగ్రేటేడ్ మార్కెట్ నిర్మాణంతో కొంతమందికి స్థలాలు రాక కూరగాయలు అమ్ముకోవడానికి వీలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు.మున్సిపల్ కమిషనర్ చొరవచూపి ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో స్థలం కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కూరగాయల వ్యాపారం చేస్తూ జీవనోపాధి పొందుతున్న తమకు దారి చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో కూరగాయల వ్యాపారులు ధరవత్ నరేష్ బీక్యానాయక్, మంగునాయక్, నాగునాయక్, హుస్సేన్, లక్ష్మీ,భారతమ్మ,సైదమ్మ పద్మ కవిత, కోటేశ్వరి, బుజ్జి, సోమ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ మండల అధ్యక్షునిగా వెంకటప్పాచారి

నవతెలంగాణ-మునగాల

ఆర్ఎంపీ మండల అధ్యక్షులుగా వెలిద వెంకటప్పాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంగళవారం మండల కేంద్రంలోఆర్ఎంపీ,పీఎంపీల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ ఎన్నికకు సంఘం రాష్ట్ర నాయకులు బ్రహ్మం, సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ డాంగే హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు వెంకటప్పాచారి మాట్లాడుతూ 40 మంది ఆర్ఎం పీలు మరియు పీఎంపీలు రూరల్ మెడికల్ అసోసియేషన్‌కు మూకుమ్మడిగా రాజీనామా చేసి తెలంగాణ ఆర్ఎంపీ,పీఎంపీ సంక్షేమ సంఘంలో చేరడం సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గం నాయకులు తన్నీరు సత్యనారాయణ, నడిగూడెం మండల అధ్యక్షుడు శ్రీరాములు, జిల్లా నాయకులు నాగరాజు, లేళ్ళ లింగయ్య, చంద్రమౌళి, శంకర్, బుర్రి శ్రీను, జానీపాషా, అంజి, కత్తి వెంకన్న, రాజు పాల్గొన్నారు.



హెూర్డింగ్‌లకు కోడ్ వర్తించదా ?

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

తెలంగాణతో సహా చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, మిజోరాం, రాజస్థాన్ ఐదు రాష్ట్రాలకు సోమవారం ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణ రాష్ట్రంలో నవంబర్ 30న ఎన్నికలు జరగనున్నట్లు ఎన్నికల కమిషనర్ అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేశారు. నేటి నుంచి కోడ్ అమల్లోకి వస్తుందని ప్రకటన చేశారు. వెబ్సైట్లో రాజకీయ నాయకుల ఫోటోలు, గోడల పైన రాతలు, హెూర్డింగులు, ఫ్లెక్సీలు, బ్యానర్లు తొలగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలను కిందిస్థాయి అధికారులు అంత సీరియస్గా తీసుకున్నట్లు కనిపించడం లేదు. మండల కేంద్రంలో కొన్ని ఫ్లెక్సీలు, గోడ రాతలు తుడిపేసినప్పటికీ అక్కడక్కడ గోడమీద రాతలు రాసే ఉన్నాయి. పెద్ద హెూల్డింగ్‌లు మాత్రం తొలగించలేకపోయారు. దీంతో ప్రజలు ఇదేంది ఎన్నికల కోడ్ వీళ్ళకు కోడ్ వర్తించదా? అని ఎవరికి వారే ప్రశ్నించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా స్థాయి అధికారులు జోక్యం చేసుకొని హెూడింగులను తొలగించాలని కోరుతున్నారు.

మూడోసారీ బీఆర్ఎస్ గెలుపు తథ్యం

నవతెలంగాణ-ఆలేరు టౌన్



రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మూడవసారి బీఆర్ఎస్ పార్టీ గెలుపు తథ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, ప్రభుత్వం విప్, ఆలేరు శాసన సభ్యురాలు సునీత మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బలమైన యువనేతగా పేరుపొందిన చామల ఉదయ్ చందర్ రెడ్డి, కేసీఆర్ అన్న కుమారుడు కల్వకుంట్ల వంశీధర్ టిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి స్వాగతం పలుకుతూ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా, బిఆర్ఎస్, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల్లో నిరుత్సాహం !



- మునుగోడులో కాంగ్రెస్, వామపక్షాల పొత్తుపై రాని స్పష్టత
- మధ్యంతరంగానే ఆపేసిన కాంగ్రెస్ ప్రజాచైతన్య యాత్ర

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

అధికారికంగా కాంగ్రెస్, వామపక్షాల పొత్తు కుదరనే లేదు. ఎక్కడి నుంచి ఎవరు పోటీ చేస్తారని నిర్ధారణ జరగనే లేదు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారాలు ఊపు అందుకుంటున్నాయి. తాజా పరిణామాల నేపథ్యంలో మునుగోడు నియోజకవర్గంలోని కింది స్థాయిలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరుత్సాహానికి గురవుతున్నారు. వామపక్షాల పొత్తు వల్ల మునుగోడు సిపిఐకి కేటాయిస్తే తమ పరిస్థితి ఏంటి అని ఆశావహులు ఎవరికి వారే ప్రశ్నించుకుంటున్నారు. మునుగోడు టికెట్టు నాకే అంటే నాకే అని పోటీపడిన పీసీసీ కార్యదర్శి చెలమల కృష్ణారెడ్డి, పాల్వాయి స్రవంతి, పున్న కైలాస్ లతోపాటు కార్యకర్తలు గ్రామ మండల స్థాయి నాయకులు నిరుత్సాహానికి గురవుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి వామపక్షాలతో పొత్తు ఉంటే తప్పేమీ లేదు కానీ మునుగోడు టికెట్ వామపక్షాలకు కేటాయించకుండా ఉంటే బాగుంటుందని సన్నిహితులతో చర్చిస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర అధిష్టానానికి సైతం మొరపెట్టుకున్నట్లు తెలుస్తుంది. పిసిసి ప్రధాన కార్యదర్శి చెలమల కృష్ణారెడ్డి తను నియోజకవర్గంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్రను మధ్యంతరంగా ఇంత కష్టపడినా లాభం లేకుండా పోతుందని నిరుత్సాహానికి గురవుతున్నారు.

పోటీకి సై అంటున్న రాజగోపాల్ రెడ్డి..

ఉప ఎన్నికల్లో పెద్ద మొత్తంలో ఖర్చుపెట్టి ఓటమికి గురైన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తిరిగి మునుగోడు నుంచి పోటీ చేయెద్దని నిశ్చయించుకున్నట్లు తన సన్నిహిత వర్గాల ద్వారా విశ్వసనీయ సమాచారం. అందుకే అయన మునుగోడు బిజెపి పార్టీ కార్యక్రమాలకు, కార్యకర్తలకు ఉపఎన్నికల నుంచి దూరంగా ఉంటున్నారు. కాంగ్రెస్, వామపక్షాల పొత్తు వల్ల మునుగోడు స్థానం సిపిఐకి కేటాయిస్తున్నారని వార్తలు వెలువడడంతో మునుగోడులో బిజెపి నుంచి పోటీ చేసేందుకు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పావులు కదుపుతున్నట్లు తెలుస్తుంది. అందుకు తన ముఖ్య అనుచరులు సైతం సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించి మునుగోడు బిజెపి నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు. ఇంతకాలం స్తబ్దంగా ఉన్న రాజగోపాల్ రెడ్డి మునుగోడు బిజెపి తరఫున పోటీకి సై అంటున్న పరిస్థితి కనబడుతుంది. కాంగ్రెస్‌తో వామపక్షాల పొత్తు ఖరారు అయినట్లు మునుగోడు స్థానం సిపిఐకి కేటాయిస్తున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి పోటీలో లేకపోతే తన పాత పరిచయాల మేరకు కాంగ్రెస్ ఓట్లను కొనుగోలు చేసి గెలవచ్చనే అంచనాలో రాజగోపాల్ రెడ్డి ఉన్నట్లు తెలుస్తుంది. ఉప ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ అభ్యర్థి బరిలో ఉండడం వామపక్షాలు అధికార పక్షానికి సపోర్ట్ చేయడం వల్ల రాజగోపాల్ రెడ్డి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందారు. సాధారణ ఎన్నికల్లో గెలవచ్చనే అంచనాలో ఆయన ఉన్నట్లు తెలుస్తుంది. అధికారిక ప్రకటన అభ్యర్థుల ఎంపిక జరగకముందే కార్యకర్తలు నాయకులు ఏదో ఊహించుకొని ఏమో జరిగిపోతుందని చర్చల్లో మునిగిపోతున్నారు.



మానసిక ఆరోగ్యంతోనే విజయాలు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే మారుతీ దేవి

నవతెలంగాణ-భువనగిరి

మానసిక ఆరోగ్యంతోనే విజయాలు సాధ్యమౌతాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్యక్షులు కె.మారుతీ దేవి అన్నారు. మంగళవారం "ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం" సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, స్టాన్ ఫోర్డ్ మహిళా డిగ్రీ కళాశాల సంయుక్తంగా మానసిక ఆరోగ్యము మరియు మానసిక ఆరోగ్య చట్టంపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించి మాట్లాడారు. మానసికంగా బలంగా ఉన్నట్లయితే చదువులోనూ, చేసే విధులలోనూ వత్తిడి లేకుండా జీవితంలో రాణించగలుగుతామని, ఆరోగ్యంగా ఉంటామని ఆమె అన్నారు. ప్రతీ విషయంపట్ల ఒత్తిడి పెంచుకోకుండా తగిన విధంగా సమస్యలను అవగాహనతో పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు పరీక్షా సమయంలో అధిక ఒత్తిడికి గురై పరీక్షలలో సరిగ్గా రాయలేకుండా ఉత్తీర్ణత సాధించలేకపోతున్నారని ఆమె అన్నారు. మానసిక ఆరోగ్య చట్టం యొక్క పరిధులను, చట్టం చూపించిన విధులు, బాధ్యతలను విద్యార్థులకు వివరించారు. భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి కె. మురళీమోహన్ మాట్లాడుతూ మానసిక వికలాంగులపై మరియు మానసిక వ్యాధితో బాధపడుతున్న, బలహీనులైన వారిని చూచి హేళన చేయరాదని, వీలైతే వారిని ఆసుపత్రికి తరలించాలని , సరియైన వైద్య సదుపాయాన్ని కల్పించాలని ఆయన కోరారు. డాక్టర్ మురళి మాట్లాడుతూ ఏదేని మానసిక రుగ్మతలు, మానసిక సమస్యలు ఉన్నట్లయితే తక్షణ వైద్య సాయానికై జిల్లా ఆసుపత్రిని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14416 ని సంప్రదించాలని ఆయన కోరారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో వేగవంతమైనటువంటి జీవన గమనంలో ప్రతి ఒక్కరూ మానసిక ప్రశాంతతతో ఆలోచించి తమ సమస్యలను జయించాలని, మానసిక సమస్యకు పరిష్కారాన్ని చూసుకోవాలని కోరారు. స్టాన్ఫోర్డ్ మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థలు ద్వారా ఎంతోమంది విద్యార్థులను, మనోధైర్యం కల్గిస్తూ, వారిని ఉపాధ్యాయులుగా, ఉత్తమ పౌరులుగా తయారు చేశామని అన్నారు .విద్యార్థులకు చదువుతోపాటు ఇతర సామాజిక అంశాలపై చైతన్యం కల్గిస్తూ, విజ్ఞాన అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయసహాయ న్యాయవాదులు సరగడ జైపాల్, జి.శంకర్, ప్రత్యేక ప్రభుత్వ న్యాయవాది బాబురావు, కుమారి వెన్నెల, హెచ్ఆర్డి వరప్రసాద్, పారా లీగల్ వాలంటీర్ వెంకటేష్, ప్రిన్సిపాల్స్ ఎం డి జహంగీర్ అలీ, వెంకట్ రెడ్డి, పాండు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి అమలుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి రూరల్



ఎన్నికల షెడ్యూలు ప్రకటన అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు క్షేత్రస్థాయిలో అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టరు టి వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల షెడ్యూలు వెలువడిన 24 గంటలలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ననుసరించి జిల్లాలో 3194 వాల్ పెయింటింగ్స్, 5435 పోస్టర్స్, 5280 బ్యానర్స్, ఇతర చోట్ల 370, అలాగే ప్రయివేటు స్థలాలలో సంబంధించి 1062 వాల్ పెయింటింగ్స్, 341 పోస్టర్స్, 150 బ్యానర్స్ , ఇతర చోట్ల 5 తొలగించడం జరిగిందని ఆయన తెలిపారు. గత మూడు రోజుల నుండి ఇప్పటివరకు 3 లక్షల 47 వేల 312 రూపాయల విలువ గల మద్యం పట్టివేత జరిగిందని, 77 మందిని బైండోవర్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ననుసరించి ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.

కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

నవతెలంగాణ-భువనగిరి రూరల్



ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి పరిశీలించారు. అన్ని విభాగాల నోడల్ టీముల సమన్వయంతో నివేదికలు సకాలంలో ఎలక్షన్ కమీషన్ కు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని కంట్రోల్ రూమ్ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ భాస్కరరావు, అధికారులు ఉన్నారు.

ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరే కారణం

నవతెలంగాణ-ఆలేరు టౌను

ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కాకపోవడానికి స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్య వైఖరే కారణమని రెవిన్యూ డివిజన్ సాధన కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం, కో కన్వీనర్ మొరిగాడి చంద్రశేఖర్‌లు ఆరోపించారు. మంగళవారం ఆలేరు పట్టణంలోని షాదీఖానా ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రెవిన్యూ డివిజన్ సాధన కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. ఐదు సంవత్సరాలుగా ప్రజల నుండి డిమాండ్ ఉన్న ప్రాంతం, అన్ని అర్హతలు ఉన్న ఆలేరును రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డికి గుణపాఠం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో ఎన్నో డివిజన్ సాధన కమిటీ సభ్యులు, చెక్క వెంకటేష్ , రాచకొండ. జనార్ధన్, బడుగు. జాంగిర్, కళ్ళేపు. ఆడవయ్య , కెమెడీ, ఉప్పలయ్య, శ్రీశైలం, నరేష్, రవి, ఇక్బాల్, మల్లేశం, ఎండి.సలీం, బిక్షపతి, కుమార్, అశోక్, కుమార్ పాల్గొన్నారు.

పత్తి అమ్మకాలపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-ఆలేరు టౌన్



పత్తి పంట అమ్మకాల కొరకు, రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి వ్యవసాయ అధికారులు ఆలేర్ పట్టణంలోని బహదూర్ పేటలో మంగళవారం అవగాహన కల్పించారు. బహదూర్ పేటలో సిసీఐ ఆలేర్ ఆధ్వర్యంలో పత్తి పంట మార్కెట్‌కి తీసుకువచ్చే ముందు తీసుకోవలసిన నాణ్యత ప్రమాణాల గురించి వివరించారు. రైతు పండించిన పత్తి పంటను కచ్చితంగా ఆధార్ నంబర్ కలిగి ఉన్నట్లు రుజువు సమర్పించాలని కోరారు. వేలిముద్ర విధానం ద్వారా ఆధార్ ప్రామాణీకరణ చేయించుకోవాలని తెలిపారు. ఆధార్ లేని పక్షంలో ఇతర గుర్తింపు కార్డు, పాన్ కార్డ్ లేదా ఓటర్ ఐడి, డ్రైవింగ్ లైసెన్స్ తీసుకురావాలని అన్నారు. రైతులందరూ తప్పక ఈ-కేవైసీ చేయించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ పద్మజ, మండల వ్యవసాయ అధికారిని పద్మజ, ఏఈఓ, రాకేష్, రైతులు పాల్గొన్నారు.

నూతన కరెంటు స్తంభాలు ఏర్పాటు

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలోని రెడ్డిగూడెం వెనకాల వీరారెడ్డి వ్యవసాయ క్షేత్రం సమీపంలో గత రెండు నెలల క్రితం కురిసిన వర్షాలకు విద్యుత్ హై టెన్షన్ 33కేవి మేయిన్ లైన్ స్తంభం నేలకు ఒరిగి అత్యంత ప్రమాదకరంగా ఉన్నదని, హై టెన్షన్ , విద్యుత్ స్తంభము నేలకు ఒరిగి రెండు నెలలు కావస్తున్న స్తంభాన్ని విద్యుత్ తీగలను సరి చేయకపోవడం, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని ఇటీవల నవ తెలంగాణలో వచ్చిన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. విద్యుత్తు ఎడి.సూర్యనాయక్ ఆదేశాలతో విద్యుత్ ఏయి, వెంకటేశ్ ఆధ్వర్యంలో నుతన విద్యుత్ పోల్సు నాటించారు. నిత్యం తిరిగే రైతులు నవతెలంగాణ దినపత్రికకు, విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యుత్ అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించి నూతన స్తంభం వేసి లైనును పునరుద్ధరన చేయడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

నూతన మండలం ప్రకటన పట్ల హర్షం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మత్స్యాది వేములకొండ అరూర్ నూతన మండలంగా ప్రభుత్వం సోమవారం ప్రకటించడంతో నూతన మండలంలోని గ్రామాల ప్రజా ప్రతినిధులు, ప్రజలు మంగళవారం స్థానిక శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో మండలం సాకారమైనందుకు గ్రామాల ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, కేశిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి,గూడూరు శివశాంత్ రెడ్డి, చిట్టెడి జనార్ధన్ రెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, చిట్టెడి వెంకట్ రామ్ రెడ్డి,సోలిపురం సాగర్ రెడ్డి, కీసర్ల సత్తి రెడ్డి, ఏనుగు అంజి రెడ్డి, శివరాత్రి శ్రీను,చెరుకు శివయ్య, కావటి ఉప్పలయ్య, మర్రి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ములాయం సింగ్ యాదవ్ వర్ధంతి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా ములాయం సింగ్ యాదవ్ యూత్ బ్రిగేడ్ అధ్యక్షుడు మేకల బాలు, సమాజ్వాది అధ్యకులు ప్రొఫెసర్ సింహాద్రి, మేకల కృష్ణ, దుబ్బాక విజయ్, శేఖర్ ఆజాద్ రిజ్వన్, అరివింద్ యాదవులు పాల్గొన్నారు.

గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో చేరికలు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

బిఆర్ఎస్ పార్టీలో చేరిన జిల్లా బి ఆర్ టి యు పెయింటర్స్ సభ్యులు 150 మంది, ఆలేరు యోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కందుల శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, బిజెపి ఇతర పార్టీలకు రాజీనామా చేసి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పెయింటర్ రాష్ట్ర అధ్యక్షుడు ,వంగ.కిషన్ , జిల్లా అధ్యక్షులు, కందుల నరసింహారావ, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ దశరథ, కోశాధికారి కందుల రామచందర్, పుల్లూరి రవి, కందుల గోవర్ధన్‌తో పాటు 150 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షునిగా రమేష్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టి సెల్ అధ్యక్షులు గా భూక్యా రమేష్ నాయక్ ను నియమిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తు నా పదవి కి సహకరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటే రెడ్డి, కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేస్తారని అన్నారు.

గ్రామంగానే కొనసాగించాలంటూ నిరసన

నవతెలంగాణ-వలిగొండ రూరల్

వేములకొండ గ్రామాన్ని నూతన మండలకేంద్రంగా ప్రభుత్వం ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ వేములకొండ ఎంపిటిసి సామరామ్ రెడ్డి, అఖిలపక్షం నాయకులతో కలిసి మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజా గెజిట్‌ను ఉపసంహరించుకొని నూతనంగా వేములకొండ గ్రామాన్ని ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడ బాలయ్య, ఎలగందుల అంజయ్య బోడ సుదర్శన్, ఎలగందుల రవీందర్, రసూల్, ఆకుల వెంకన్న, కొత్త రామ్ చెంద్రమ్, జనార్దన్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

పంతంగి టోల్గేట్ వద్ద రూ.లక్ష సీజ్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన తర్వాత మంగళవారం రాత్రి 12 గంటల సమయంలో చౌటుప్పల్ మండలం పంతంగి టోల్గేట్ చెక్ పోస్ట్ వద్ద తనిఖీలలో భాగంగా గుర్తు తెలియని వాహనంలో లక్ష రూపాయలు పట్టుబడ్డాయని వాటిని సీజ్ చేసినట్టు ఇన్స్పెక్టర్ దేవేందర్ తెలిపారు.

నీటి సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

స్వాములవారి లింగోటం గ్రామ పంచాయతీ పరిధిలోని నీటి శుద్ధి కేంద్రం నిర్వాహన మరమ్మతుల కారణంగా ఈ నెల 12వ తేది నుంచి 14 వరకు నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు చౌటుప్పల్ మిషన్ భగీరథ గ్రేడ్ డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ పి ధనుంజయ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. చౌటుప్పల్ పరిధిలోని 53, నారాయణపురం పరిధిలోని 65, పోచపల్లి పరిధిలోని 19, వలిగొండలోని 4ఆవాసాలకు నీటిని నిలిపివేనున్నట్లు తెలిపారు.

ఆయిల్‌ఫాంకు ఉపాధిహామీని అనుసంధానం చేయాలి

- రైతు సంఘం ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ రామన్నపేట



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ఆయిల్ ఫాం తోటలకు అనుసందానం చేసి ఆయిల్ ఫాం రైతుల సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల మేక అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా ఉద్యానవన అధికారికి మంగళవారం వినతి పత్రం అందజేసి మాట్లాడారు. వరి కన్నా ఆయిల్‌ఫాం తోటలతో రైతులకు అధిక ఆదాయం వస్తుందని, ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుండడంతో జిల్లాలో సుమారుగా 3వేల ఎకరాలలో ఆయిల్ ఫాం తోటలు సాగు చేస్తున్నారన్నారు. నాలుగు సంవత్సరాల తర్వాత పంట చేతికొస్తుందన్నారు. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో తోటలు యాజమాన్యానికి ప్రభుత్వం సాగు ఖర్చుల క్రింద రూ.4,200 మాత్రమే ఇవ్వడం సరి కాదన్నారు. అలాగే జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఆయిల్ ఫాం తోటలకు అనుసందానం చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఆయిల్ ఫాం రైతులకు 90శాతం సబ్సిడీతో మినీ ట్రాక్టర్లు ఇవ్వాలని వారు కోరారు. బ్యాంకుల ద్వారా ఆయిల్ ఫాం తోటలకు ఎకరాకు 2లక్షల రూపాయలు ఇవ్వాలని, ఉద్యానవన శాఖ అధికారి నెలకు ఒక సారి తోటలను పరిశీలించాలని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో రైతు సంఘం మండల అధ్యక్షులు గన్నెబోయిన విజయభాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

నాగటి నారాయణ సేవలు మరువలేనివి

- టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్

నవతెలంగాణ-రామన్నపేట



తొలితరం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రధాన ఉద్యమకర్త, అగ్రశ్రేణి నాయకుడు నాగటి నారాయణ సేవలు ఉపాధ్యాయ లోకం మరువలేదని, ఆయన ఆశయా సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయు ఫెడరేషన్(టీఎస్ యుటిఎఫ్) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ అన్నారు. నారాయణ ప్రథమ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. చక్కని విషయపరిజ్ఞానం, పరిపూర్ణమైన నాయకత్వ లక్షణాలున్న గొప్ప వ్యక్తి అని నాయకులు ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్, ఉపాధ్యాయులు జానయ్య, విజయ్ రెడ్డి, ఎం ఆర్ సి సిబ్బంది భిక్షం, విజయ్ పాల్గొన్నారు.


బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో చేరికల జోరు కొనసాగుతోందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య అన్నారు. గుండాల మండలం వెల్మజాల గంగాపురం150 మంది కార్యకర్తలు, తుర్కలషాపురం గ్రామం నుండి ఆటో కార్మికుల యూనియన్ సభ్యులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఐలయ్య కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెసు ప్రభంజనం కొనసాగడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో గుండాల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలురు రాంరెడ్డి సర్పంచ్ ప్రకాశ్ లు పాల్గోనగా కాంగ్రెస్ పార్టీ లోకి చేరిన వారిలో ఆటో యూనియన్ సభ్యులు ఉప్పుల మల్లయ్య, సురిగల భిక్షపతి,ఆనబత్తుల గణేష్,వంగాల పాండు, వంగాల ఎల్లయ్య, మట్టిపెల్లి నర్సింహ్మ కునగళ్ల ఉపేందర్, గడ్డం దయాకర్, ఖమ్మంపాటి సోమసాయిలు, పొన్నగాని నారమల్లు, చిలువేరు భిక్షం, కొండ యాదయ్య ఉన్నారు.

సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



ఆలేరు శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసం సోషల్ మీడియా కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కోరారు.మంగళవారం పట్టణంలో నియోజకవర్గ సోషల్ మీడియా సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత సోషల్ మీడియా బాధ్యులపై ఉందన్నారు. ఆలేరులో గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గెలుపు సోషల్ మీడియా కీలక పాత్ర వహించాలని సూచించారు. ఈ సమావేశంలోఅలేర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు గడ్డమీది రవీందర్ గౌడ్ ,అలేర్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, కో కన్వీనర్ బైరి మహేందర్ గౌడ్, ఆత్మకూర్ మండల కన్వీనర్ విజయ్ కుమార్, తుర్కపల్లి కన్వీనర్ శ్రీకాంత్, యాదగిరి గుట్ట కన్వీనర్ అన్వర్, గుండాల మల్లా రెడ్డి, ఆలేర్ మండల కన్వీనర్ మోరిగడి శ్రీనివాస్, మోటకొండూర్ శ్రీకాంత్ మధు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
బుధవారం | అక్టోబర్ 11,2023 | www.navatelangana.com

మిర్చి బస్తాలను తీసుకెళ్లండి

నవతెలంగాణ-చింతలపాలెం

పెద్దమ్మ కోల్డ్ స్టోరేజ్‌కు మిర్చి బస్తాలను రైతులు తీసుకురావాలని ఆ స్టోరేజ్ యజమాని దేవిరెడ్డి బాలవెంకటరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కొన్ని అనివార్యమైన కారణాలతో నా కోల్డ్ స్టోరేజ్ ఇబ్బందుల్లో ఉందని, కోల్డ్ స్టోరేజ్ నుంచి కొన్ని బస్తాలు మిస్ అయినట్టు నాకు సమాచారం అందిందన్నారు. దయచేసి రైతులందరూ కోల్డ్ స్టోరేజ్ దగ్గరికి వచ్చి వారి యొక్క బస్తాలను చెక్ చేసుకొని ఎవరైతే నా పెద్దమ్మ కోల్డ్ స్టోరేజ్‌లో మిర్చి బస్తాలు పెట్టారో ఆ రైతులందరూ కూడా తమ యొక్క మిర్చి బస్తాలను కోదండరాం కోల్డ్ స్టోరేజ్‌కి గాని, సత్యదేవ కోల్డ్ స్టోరేజ్‌కి గాని తరలించుకోవాల్సిందిగా కోరుతున్నట్టు తెలిపారు.దీనికి గాను మీరు కోల్డ్ స్టోరేజ్‌కి ఎటువంటి కిరాయి చెల్లించక్కర్లేదని, దయచేసి నన్ను క్షమించగలరని, మీకు అసౌకర్యం కలిగించినందుకు క్షమాపణలు కోరుతున్నట్టు తెలిపారు. వివరాలకు ఫోన్ నెం: 8008885375 సంప్రదించాలన్నారు.

రెండవ ఏఎన్‌ఎంల సమ్మె విరమణ

నల్లగొండ కలెక్టరేట్ : ఈనెల 5వ తేదీ నుండి హైదరాబాద్ కోటీలోని డి.హెచ్ కార్యాలయము వద్ద జరుగుతున్న రెండవ ఏఎన్‌ఎం ల నిరవధిక పోరాటాన్ని విరమణ చేస్తున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి తెలిపారు. మంగళ వారం నల్లగొండ డిఎంహెచ్‌ఓ కొండలరావు కు సమ్మె విరమణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు రోజులుగా రెండవ ఏఎన్ మ్ అలుపెరగని పోరాటాన్ని నిర్వహిస్తున్నారని ఆయన కొని ఆడారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె తరువాత అటువంటి పోరాటం మళ్లీ రెండవ ఏఎన్ఎంల దేని అన్నారు.సోమవారం జరిగిన చర్చల ఫలితంగా రెండు రోజుల్లో పిఆర్సి బకాయిలను చెల్లిస్తామని, ఈనెల 17వ తేదీన 100శాతం గ్రాస్ శాలరీ పరిశీలించడానికి కమిటీ సమావేశం అవుతుందని, మిగిలిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ గడల శ్రీనివాసరావు హామీ ఇవ్వడంతో సమ్మెను విరమణ చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎం ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పోలే రత్నకుమారి, గీతా రాణి, హైమావతి,పద్మ, వసుమతి,వెంకటమ్మ నిర్మల సరిత,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం సేకరణకు ప్రణాళిక సిద్ధం

- దిగుబడి అంచన 9,61,046 మెట్రిక్ టన్నులు
- సాధారణం కంటే తగ్గిన సాగు
- 296 కేంద్రాలలో..4,15,559 మెట్రిక్ టన్నులు
- ఈ ఏడాది మద్దతు ధర క్వింటాకు రూ.143 పెంపు
- 'గ్రేడ్-1 రకానికి రూ.2,203, సాధారణ రకానికి రూ.2,183



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

2023 ఖరీఫ్ సీజన్‌లో జిల్లావ్యాప్తంగా 9,61,046 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ అధికారులు అంచనా వేశారు.కాగా వానాకాలం రైతులు పండించిన ధాన్యం సేకరణకు జిల్లా అధికారులు పక్కాగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వ్యవసాయ, పౌర సరఫరాల శాఖల అధికారులు జిల్లా నుంచి ధాన్యం సేకరణకు ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా రైతులు 3,46,739 ఎకరాలలో వరి సాగు చేస్తుండగా 9,61,046 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు.అందుకు తగిన విధంగా 296 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.జిల్లాలో 3,46,739 ఎకరాల వరి సాగు జిల్లాలో ఈ వానాకాలం సీజన్‌లో 3,46,739 ఎకరాలలో వరి పంట సాగవుతోంది.గత సంవత్సరం ఖరీఫ్ సీజన్‌లో 3,77,843 ఎకరాలలో వరి సాగు కాగా ఈ సీజన్‌లో వర్షాభావం పరిస్థితులు, సాగర్ నీరందకపోవడంతో వారి సాగు తగ్గింది.గతేడాది కంటే 31,104 ఎకరాలు తక్కువగా సాగు చేశారు. కాగా ఎకరాకు 2.80 మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని, తద్వారా జిల్లాలో మొత్తం వరి దిగుబడి 9,61,046 మెట్రిక్ టన్నులు వస్తుందని వ్యవసాయ, పౌర సరఫరాల అధికారులు అంచనా వేశారు. దీనిలో స్థానిక అవసరాలకు 78,987 మెట్రిక్ టన్నులు, విత్తనాల కోసం మరో 1500 మెట్రిక్ టన్నులు పోగా మిగిలిన 8,80,559 మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నారు. దీనిలో మిల్లర్లు నేరుగా 3.50 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసే అవకాశం ఉందని, మార్కెట్‌లో మరో 1.15 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తారని అంచనా వేశారు.మిగిలిన 4,15,559 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యాన్ని పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న 296 కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని నిర్ణయించారు..

296 కొనుగోలు కేంద్రాలు..

జిల్లాలో ఈ వానకాలంలో రైతుల వద్దనే 296 కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నది. సహకార సంఘాల ద్వారా 113 కేంద్రాలు, ఐకేపీ ద్వారా 183 కేంద్రాలు, మొత్తం 296 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా సిబ్బందికి కొనుగోళ్లపై శిక్షణ పూర్తి ఇస్తున్నారు.ధాన్యం కొనుగోళ్లు ఈ ఏడాది నవంబర్‌లో ప్రారంభించి, వచ్చే ఏడాది జనవరి వరకు కొనుగోలు చేసేలా ప్రణాళిక ఖరారు చేశారు.

ఈ సంవత్సరం పెరిగిన మద్దతు ధర 143..

గత ఏడాది గ్రేడ్-ఏ రకం ధాన్యానికి క్వింటాకు రూ.2060 మద్దతు ఉండగా కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది అదనంగా రూ.143 పెంచి రూ.2203 ఇవ్వాలని నిర్ణయించింది. సాధారణ రకానికి కూడా గతేడాది రూ.2,040 ఉండగా ఈ ఏడాది రూ.143 పెంచి రూ.2,183 ఇవ్వనుంది.ఈ సారి వరి కోతలు ముందుగానే ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందస్తుగానే కొనుగోలుకేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు.

కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి
సివిల్ సప్లై డిస్ట్రిక్ట్ మేనేజర్- రాంపతి

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు 296 సెంటర్లు సిద్ధంగా ఉన్నాయి.వాటి ద్వారా రైతుల నుండి ధాన్యం సేకరించనున్నాం. రైతులకు సెంటర్లలో ఎలాంటి ఇబ్బందులు కలకుండా చర్యలు చేపడుతున్నాం.

స్వేచ్ఛగా, పారదర్శకంగా ఎన్నికలను నిర్వహించాలి

- ఎన్నికల నియమావళిని పగడ్బందీగా అమలు చేయాలి
- నైతిక విలువలకు లోబడి ఎవరైనా ఎన్నికల్లో పోటీ చేయవచ్చు
- శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిషేధం
- కలెక్టర్ కర్ణన్



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ననుసరించి తెలంగాణ రాష్ట్ర శాసన సభ సాధారణ ఎన్నికలు స్వేచ్ఛగా,శాంతి యుతంగా, నిష్పక్షపాతంగా,పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి.కర్ణన్ అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి సోమవారం నుండి అమలు లోకి వచ్చినందున పకడ్బందీగా అమలు చేయాలన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఉదయాదిత్య భవన్లో ఆర్వోలు, ఏఆర్వోలు, ఎఫ్ఎస్టి, ఎమ్సిసి, విఎస్టి, ఎస్ఎస్టి, అకౌంటింగ్, ఎన్నికల వ్యయ పర్యవేక్షణ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించి ఎన్నికల ప్రవర్తన నియమావళి పై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలలో నైతిక విలువలు పాటిస్తూ రాజ్యాంగంలో అందరూ సమానులే అనే భావనతో అన్ని వర్గాలు, అన్ని కులాల వారు ఎన్నికలలో పోటీ చేయవచ్చు అన్నారు. ఎన్నికలలో ధనబలం, అంగబలంతో ఇతరులను లోబర్చుకోవడం, ఇతర పార్టీల అభ్యర్థులను నియంత్రించడం, దాడులు చేయడం ఎంత మాత్రం సమంజసం కాదన్నారు. ర్యాలీ,సభలు, శాంతి యుతంగా నిర్వహించు కోవాలని అన్నారు. సమావేశాలలో మతపరమైన ప్రసంగాలతో ఇతరులను కించపరచడం లాంటివి చేయరాదని, అదేవిధంగా వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించరాదన్నారు. మంత్రులు ఇతర ప్రజాప్రతినిధులు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించడం శంకుస్థాపనలు చేయ రాదని అన్నారు. ప్రభుత్వ స్థలాలు అయిన మైదానాలు, పాఠశాలల, కళాశాలల స్థలాలు మొదలగునవి అర్వోలు ప్రాధాన్యత క్రమంలో రాజకీయ పార్టీల సభలు, సమావేశాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఆయా నియోజకవర్గాలలో కేటాయించాలని తెలిపారు. రాజ్యాంగాన్ని భంగపరిచే విధంగా మేనిఫెస్టోలు, హామీలు ఇవ్వరాదన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి డిసెంబర్ 5 వరకు అమలులో ఉంటుందన్నారు. నియమావళి పరిధిలోకి జిల్లాలలోని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, మంత్రిత్వ శాఖలు, సంస్థలు, మొదలగునవి అన్ని ఎన్నికల కోడ్ పరిధిలోకి వస్తాయన్నారు. ప్రచారానికి మాత్రం ఆర్వో అనుమతితో వాహనాలను ఉపయోగించుకోవాలని తెలిపారు.

పోటీ చేస్తే అభ్యర్థి బ్యాంకు ఖాతా వివరాలను ఆర్వోకు అందజేయాలి

పోటీ చేసే అభ్యర్థి తను ముందుగా ఒక బ్యాంక్ అకౌంట్ ప్రారంభించి ఆ ఖాతా నుండి అన్ని రకాల చెల్లింపులు చేసి దానికి సంబంధించిన వివరాలు ఆర్వోకు సమర్పించాలన్నారు. ఒకవేళ అభ్యర్థులు ఎలాంటి సమాచారం లేకుండానే డబ్బుల పంపిణీ, మద్యం పంపిణీ, బహుమతుల పంపిణీ, మొదలగున వాటిపై ఎన్నికల అధికారులు అప్రమత్తంగా ఉండి అన్నిటిని లెక్క కట్టాలన్నారు. ఎన్నికల అధికారులు తనిఖీలలో భాగంగా నగదు పట్టుబడితే సీజ్ చేసి సంబంధిత ప్రొఫార్మాలు నమోదు చేసి ఉన్నతాధికారులకు తెలియపరచాలన్నారు.10 వేల రూ.ల కు మించి ఎన్నికల సామగ్రి, 50వేల రూపాయల కంటే ఎక్కువ మొత్తము డబ్బులు రవాణా చేయరాదన్నారు.ఎంసిఎంసిటీం ఆధ్వర్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో అనుమతి పొందిన ప్రకటనలు, అనుమతి లేని ప్రకటనలు, పెయిడ్ ప్రకటనలుగా విభజించి ఆయా ప్రకటనలకు ఎంత వ్యయం అయిందో నిర్ధారించాలన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన ల పై సి.విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పర్యవేక్షణ బృందాలకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఆర్వోలు హేమంత్ కేశవ్ పాటిల్, జె.శ్రీనివాస్,రవి, చెన్నయ్య, శ్రీరాములు, దామోదర్, భూసేకరణ స్పెషల్ కలెక్టర్ హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

- టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్



సీపీఐ(ఎం), సీపీఐల మద్దతుతో మునుగోడు గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని టీపీసీసీ ప్రధానకార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ధీమా వ్యక్తంచేశారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడపగడపకు ప్రజా చైతన్య యాత్ర విజయవంతమైందన్నారు. మునుగోడు సీపీఐకి కేటాయించినట్టు బీఆర్ఎస్, బీజేపీలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, దీనిని కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు నమ్మొద్దన్నారు. కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీయడానికే బీఆర్ఎస్, బీజేపీలు మునుగోడును సీపీఐకి కేటాయించినట్టు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీపీఐ, కాంగ్రెస్‌పార్టీల మధ్య చర్చలు జరగలేదన్నారు. దుష్ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీలపై నల్లగొండ జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఖండించాలని కోరారు. తనపై సీపీఐ మంచి సానుకూలంగా ఉందన్నారు. మునుగోడు ప్రజలు తనను ఆదరిస్తున్నారని తెలిపారు. గడపగడప కార్యక్రమానికి ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మునుగోడు ప్రజలను మభ్యపెట్టేందుకు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు హడావిడిగా శంకుస్థాపనలు చేశారని విమర్శించారు. మునుగోడులో శిలాఫలకాలు తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు. దళితబంధు, బీసీ బంధు, గృహలక్ష్మి పథకాలు రానివారు బీఆర్ఎస్‌పై తిరగబడడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. సీపీఐ(ఎం), సీపీఐల మద్దతుతో కాంగ్రెస్‌పార్టీ నుండి మునుగోడులో పోటీ చేస్తానని తెలిపారు. తన విజయానికి సీపీఐ(ఎం), సీపీఐలు పూర్తిగా మద్దతు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తంచేశారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ, మండల అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్, నాయకులు కేతరాజు అచ్చయ్య, పెద్దగోని రమేశ్‌గౌడ్, బత్తుల శ్రీహరి, మాదగోని శేఖర్‌గౌడ్, ఎమ్‌డి.ఖయ్యూమ్, లగ్గోని వెంకటేశ్‌గౌడ్, దొనకొండ కృష్ణ, పి.యాదయ్య, ఎర్ర విక్రమ్, వందుల రాజేశ్‌గౌడ్, కల్లెం దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

రెండో స్థానం కోసం బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పోటీ

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ -దేవరకొండ



అసెంబ్లీ ఎన్నికలలో రెండో స్థానం కోసం బిజెపి కాంగ్రెస్ పార్టీలు పోటీ పడుతున్నాయని నల్గొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తెలిపారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండలం చింతబావి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి 70మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ప్రతిపక్షాలను నమ్మరని,రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనను కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. కరడు గట్టిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు భారీగా బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ప్రతి పక్షాలను నమ్మి మోసపొవద్దని కోరారు. అభివృద్ధి పథకాలు కొనసాగాలంటే తిరిగి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోజెడ్పీటీసీ సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్,వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,స్థానిక సర్పంచ్ నోముల మల్లేష్,అంజయ్య, బొడ్డుపల్లి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి బిల్యా నాయక్..!

నవతెలంగాణ- దేవరకొండ



దేవరకొండ ఎమ్మెల్యే కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న వారిలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ముఖ్య అనుచరుడు కేతావత్ బిల్యా నాయక్ బీఆర్ఎస్‌లో చేరనున్నారు .కాంగ్రెస్ టికెట్ కోసం మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, వర్త్య రమేష్ నాయక్ ,నేనావత్ కిషన్ నాయక్ ,డాక్టర్ రవి నాయక్ ,లతోపాటు కేతావత్ బిలియా నాయక్ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేసిన వారిలో ఉన్నారు. తనకు టికెట్ వచ్చే అవకాశం కనిపించడం లేదని నిరాశకు గురై పార్టీ మారాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. కాంగ్రెస్ టికెట్ కోసం తెలంగాణ పీసీసీఅధ్యక్షుడు రేవంత్ రెడ్డితో తీవ్ర ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం దక్కే అవకాశం లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి షాక్ఇచ్చి బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు నిర్ణయించు కున్నట్లు తెలిసింది. 2014 ఎన్నికలలో టీడీపీ నుండి పోటీ చేసి కేవలం నాలుగు వేల ఓట్ల తేడాతో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ చేతిలో ఓటమి పాలయ్యారు .అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరి 2018 ఎన్నికలలో టికెట్ ఆశించి భంగపడ్డాడు. టికెట్ రాకపోవడంతో బీఎస్పీ నుండి పోటీ చేసి ఓడిపోయారు .దీంతో కాంగ్రెస్ పార్టీ ఆయనను సస్పెండ్ చేసింది .టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేవంత్ రెడ్డితో టీడీపీలో కలిసి పనిచేయడం, 2014 ఎన్నికలలో ఆయనే టీడీపీ నుండి టికెట్ ఇప్పించడం, ఆ ఎన్నికలలో స్వల్ప మెజారిటీతో ఓడిపోవడం వంటి అంశాలలో ఏ ఒక్క ఛాన్స్ అయినా కలిసి రాకపోతుందా అని టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేశాడు .కానీ కాంగ్రెస్ లో రేవంత్ రెడ్డి పైరవి జరగకపోవచ్చునని, తనకు టికెట్ వచ్చే అవకాశాలు సన్నగిల్లుతున్నాయని భావించి పార్టీ మారే అందుకు సిద్ధమైనట్లు తెలుస్తుంది. దేవరకొండ కాంగ్రెస్ టికెట్ మాజీ ఎమ్మెల్యే నేనా వత్తు బాలు నాయక్ ,వడ్త్యా రమేష్ నాయక్ పేర్లు ఢిల్లీ అధిష్టానం లిస్టులో ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది .దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ కోసం ఆశిస్తున్న వారిలో కిషన్ నాయక్, డాక్టర్ రవి నాయక్, రమావత్ జగన్లాల్, వీరంతా రమేష్ నాయక్ మొగ్గు చూపుతున్నారు. బాలునాయక్‌కు జానారెడ్డి ఆశీస్సులు ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది .సినీ యాక్టర్ చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీ నుండి వడ్త్యా రమేష్ నాయక్ పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం ప్రజారాజ్యం పార్టీని చిరంజీవి కాంగ్రెస్ లో విలీనం చేశారు. అదే సమయంలో చిరంజీవి వెంట రమేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రస్తుతం జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి ప్రచారం చేయాలని చిరంజీవిని ఆహ్వానించినట్టు సమాచారం. అయితే చిరంజీవి ఎన్నికలలో తాను ప్రచారం చేయాలంటే ఒక్క అసెంబ్లీ సీటు కావాలని, అది తాను సూచించిన దేవరకొండ అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా రమేష్ నాయక్ టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరుతున్నట్టు నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది. దీంతో రమేష్ నాయక్ కాంగ్రెస్ టికెట్ వస్తుందని చర్చ జరుగుతుంది. నేడు తెలంగాణ భవనంలో పురపాలక ఐటి శాఖ మంత్రి కేటీఆర్, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి, సమక్షంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరబోతున్నట్లు మంగళవారం ఎమ్మెల్యే తెలిపారు

సీఎం అల్పాహార పథకాన్ని పరిశీలించిన డీఈఓ

నవతెలంగాణ - చండూర్



మండలంలోని బంగారిగడ్డ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించబడుతున్న ముఖ్యమంత్రి అల్పాహార పథకంను జిల్లా విద్యాశాధికారి బొల్లారం బిక్షపతి సందర్శించి వండ బడిన టమాటా బాత్, సాంబారును స్వయంగా విద్యార్థులకు వడ్డించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం నిర్ణయించిన ఈ కార్యక్రమాన్ని విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారము అందించి విజయవంతం చేయాలని కోరారు. మంగళవారం తయారు చేయబడిన అల్పాహారము టమాటా బాత్ సాంబారు రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.రామలింగయ్య, అంగన్వాడీ సీడీపీఓ ప్రేమ్ కరణ్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సులభంగా కాంగ్రెస్ గెలుస్తుంది



- నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్

నవతెలంగాణ-కేతెపల్లి

ప్రజలు కొత్తవారిని కోరుకుంటున్నారని, పార్టీ ఓటు బ్యాంకు , ప్రభుత్వ వ్యతిరేక ఓటు , కొత్త వారికి అవకాశం ఇవ్వాలనుకొనే వారి ఓటు తో సులభంగా నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఆ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలో ఆ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమై మాట్లాడారు. 2018 ఎన్నికలముందు తనకు ఒక సమస్య వచ్చినప్పుడు అప్పటి ఎమ్మెల్యేకు ఎదురొడ్డి నిలబడినప్పుడు, కోమటిరెడ్డి బ్రదర్స్ నీలాంటి వారు వ్యాపారవేత్త గా ఉన్న నువ్వు, రాజకీయాల్లో ఉంటే ప్రజలకు మేలు జరుగుతుంది అని చెప్పటంతో వారిని స్ఫూర్తిగా తీసుకొని పార్టీలో చేరి అప్పటి నుండి పార్టీ కోసం పని చేస్తున్నానని చెప్పారు.ప్రజాక్షేత్రం లో గెలవాలంటే వ్యక్తిత్వం ముఖ్యమని , పార్టీ గుర్తు ,డబ్బు తర్వాత విషయం అన్నారు. పార్టీ అధిష్టానం పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనకు న్యాయం చేస్తూ నకిరేకల్ నియోజకవర్గ అభ్యర్థిగా తనని ప్రకటిస్తుందని నమ్మకం ఉన్నదన్నారు. కొత్త వారు పార్టీలోకి వస్తే పార్టీ బలోపేతం కావాలి గాని ఇక్కడ రివర్స్ లో పాత కాంగ్రెస్ మనుగడే ప్రశ్నార్థకంగా మారిందని చెప్పారు. సర్వే పేరుతో ఓడిపోయిన వ్యక్తిని తీసుకొని వచ్చి సర్వేలో ముందు ఉన్నాడు అంటే, మరి బీఆర్ఎస్ లో ఎందుకు టికెట్ ఇవ్వలేదు సర్వే చేయించునోళ్లు చెప్పాలన్నారు.కాంగ్రెస్ పార్టీలో ఏదైనా జరుగొచ్చుని పాత కాంగ్రెస్ వాళ్లు ఓర్పుతో ఉండాలని తెలియజేసారు.ఈ సమావేశంలో కొర్లపాడు గ్రామ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య , సీనియర్ కాంగ్రెస్ నాయకులు బీరవోలు శేఖర్ రెడ్డికాంగ్రెస్ నాయకులు బీరవోలు ఉపేందర్ రెడ్డి , సంతోష్ రెడ్డి , నర్సింహ , అంజయ్య , కృష్ణయ్య , వెంకన్న , శేఖర్ , సోమయ్య గోపి , శివ , పవన్ కుమార్ , ఉప్పి పాల్గొన్నారు.

మూడు రోజులు మిషన్ భగీరథ నీళ్లు బందు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

నల్గొండ జిల్లా నాంపల్లి మండలంలోని లింగోటం గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ప్లాంట్‌లో మరమ్మతులు చేపడుతున్న నేపథ్యంలో రేపటి నుంచి మూడు రోజులు (12, 13, 14 తేదీల్లో) యాదాద్రి భువనగిరి జిల్లాలోని నారాయణపురం, చౌటుప్పల్, పోచంపల్లి, వలిగొండ మండలాలు, నల్గొండ జిల్లాలోని మునుగోడు, చండూరు, మర్రిగూడ, నాంపల్లి, చింతపల్లి, గట్టుపల్, దేవరకొండ, కొండ మల్లేపల్లి, గుండ్లపల్లి, చందంపేట, నేరేడుగోమ్ము, గుర్రంపోడు మండలాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపి వేయబడతాయని మిషన్ భగీరథ చౌటుప్పల్ డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీరు ఏ ధనుంజయ రెడ్డి తెలిపారు.

బూత్ కమిటీల నియామకం

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలంలోని పారుపల్లి, బొందుగుల, సోమవారం తదితర గ్రామాలలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాజిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఆ పార్టీ బూత్ కమిటీలు వేసినట్టుగా తెలిపారు. బూత్ కమిటీ కన్వీనర్లుగా మహమ్మద్ అస్గర్ పాషా, జూకంటి జానకి రాములు, తాడూరి రవి, భూపతి బాలకిషన్, కందుకూరి దుర్గయ్యలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, స్థానిక సర్పంచ్ ఎడ్ల స్వరూప రామచంద్ర రెడ్డి, భూపతి బాలరాజు, రాస మల్ల ప్రశాంత్, కడారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అంటేనే మోడీకి భయం

- బీఆర్ఎస్ పథకాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇండియా కూటమి అంటేనే మోడీకి భయం పట్టిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణకేంద్రంలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో మిర్యాలగూడ నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీకి వ్యతిరేకంగా ఏర్పడిన ఇండియా కుటుంబంలో 28 పార్టీలు ఉన్నాయన్నారు. మోడీని గద్దె దించే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఇండియా కూటమి అంటేనే మోడీకి భయం పట్టుకుందని అందుకే ఇండియా పేరును భారత్‌గా ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశ సంపద మొత్తం ఆదాని అంబానీకే దోచిపెడుతున్నాడన్నారు. బీజేపీని ఓడించాలని ఏకైక లక్ష్యంతో విపక్షాలన్నీ కలిసి ముందుకు వెళ్తున్నాయని తెలిపారు దేశవ్యాప్తంగా మోడీ చరిష్మా తగ్గిపోతుందన్నారు ప్రజలను మభ్య పెట్టేందుకు మోడీ ఎన్నో ఎత్తుగడలు వేస్తున్నారని, ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయడంలో మోడీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. 1996లో తాను పార్లమెంటు సభ్యుడిగా ఉన్నప్పుడే మహిళా బిల్లుపై పట్టుబట్టామని కానీ అమలు కాలేదన్నారు. ఇప్పుడు ఆగమేఘాల మీద మహిళా బిల్లు తీసుకొచ్చారని ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న 2024లో మహిళా బిల్లును అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు జనాభా లెక్కలు, చేయాలని నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని అప్పుడే బిల్లు అమలుకు సాధ్యమవుతుంది అని చెప్పడం సరైనది కాదన్నారు. ఎన్నికల కోసమే మోడీ మహిళా బిల్లు తీసుకొచ్చారని విమర్శించారు. కులగణన చేయాలని ఇండియా కూటమి కోరుకుంటుందని దానిని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చాలని కోరుకునే ఏకైక పార్టీ బీజేపీ అని విమర్శించారు. మణిపూర్‌లో అంత హింసకాండ జరిగినా మోడీ ఒక్క మాట కూడా మాట్లాడలేదని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను అమ్మి కార్పొరేట్లకు ధారదత్తం చేస్తున్నారన్నారు. కేసీఆర్‌ను ఇండియా కూటమిలోకి రావాలని ఆహ్వానించినా రాలేదని, భవిష్యత్తులో బీజేపీకి దగ్గరయ్యేందుకు కేసీఆర్ ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. అందుకే తెగదెంపులు చేసుకున్నామని చెప్పారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా తాము కీలకంగా వ్యవహరిస్తామని కేటీఆర్ చెప్పడం వెనకాల అర్థం అదే ఉందన్నారు. 2018లో కేసీఆర్ ఇచ్చిన గృహలక్ష్మి నిరుద్యోగ భృతి ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. మళ్లీ అనేక పథకాలు తెరపై తీసుకొచ్చి ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని కానీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఎన్నికల తర్వాత బంద్ అవుతాయని ,ప్రజలు కూడా కేసీఆర్‌ను నమ్మడం లేదని విమర్శించారు. ఎన్నికల్లో కేసీఆర్ దుకాణాన్ని ప్రజలు బంద్ చేస్తారని జోస్యం చెప్పారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎర్రజెండా నిరంతరం పోరాడుతుందని శాశ్వతంగా ప్రజలకు లబ్ధి చేకూర్చే విధంగా పథకాలు అందేలా చూస్తున్నామని తెలిపారు. తాత్కాలిక ప్రయోజనాలకు ఆశపడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు. కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి మిర్యాలగూడలో ఎర్రజెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ఖమ్మం, నల్గొండ జిల్లా కార్యదర్శులు నున్నా నాగేశ్వర్ రావు, ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, సీనియర్ నాయకురాలు గాదె పద్మ, జిల్లా కమిటీ, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో కలకలం



- అభ్యర్థులు ఖరారు అంటూ సోషల్ మీడియాలో వైరల్
- దామోదర్ రెడ్డి-రమేష్ రెడ్డి ల మధ్య పెరుగుతున్న దూరం
- ఢిల్లీలో ఉత్తమ్ నివాసంలో దామన్న,
- కోమటిరెడ్డి ఇంట్లో పటేల్
- ఆలస్యం కానున్న జాబితా

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్ పార్టీలో టికెట్ల కలకలం రేపుతుంది.ఇంకా జాబితా, పొత్తులు ఫైనల్ కాకపోయినప్పటికీ 62 మందితో జాబితా అంటూ పలు పత్రికల్లో,సోషల్ మీడియాలో రావడం దుమారం రేపుతోంది. అభ్యర్థుల పేర్లతో జాబితా వైరల్ అవుతుండడంతో ఉమ్మడి జిల్లాలో హల్‌చల్ నెలకొంది. ఇదిగాక జాబితాను పార్టీకి చెందిన కార్యకర్తలు సోషల్ మీడియాలో భారీగా వైరల్ చేస్తున్నారు. దీంతో టికెట్లు ఆశిస్తున్నవారు ఆందోళన చెందుతున్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ టికెట్లను ప్రకటించి ఎన్నికల యుద్ధ రణరంగానికి సిద్ధపడుతుండగా కాంగ్రెస్ మాత్రం వడపోతలు,పొత్తులు, కమిటీల భేటీలు చర్చలతో కాలయాపన చేస్తూ నాయకుల , కార్యకర్తల సహనాన్ని పరీక్షిస్తుంది.ఈ క్రమంలోనే రెండు ,మూడు రోజుల నుంచి పత్రికలు,సోషల్ మీడియాలలో వైరల్ అవుతున్న జాబితా ప్రకంపనలు సృష్టిస్తుంది. ప్రధానంగా సూర్యాపేట టిక్కెట్ విషయంలో మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, రేవంత్ వర్గానికి చెందిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి ల మధ్య తీవ్ర స్థాయిలో పోరు నడుస్తోంది. ఢిల్లీలో ఇంకా టికెట్ల కేటాయింపు ఫైనల్ కాకపోయినా తమ నాయకునికే టికెట్ వచ్చిందంటూ కార్యకర్తలు సోషల్ మీడియాలలో పోస్టింగ్‌లు పెడుతూ వివాదాలకు కేంద్ర బిందువుగా నిలుస్తున్నారు. జిల్లాలో ఉత్కంఠ రేపుతున్న సూర్యాపేట టికెట్‌ను దామోదర్‌రెడ్డికి కేటాయించినట్లుగా జాబితాలో పేరు ఉండడం...దీంతో పాటు కార్యకర్తలు టికెట్ ఒకే అయ్యిందంటూ హల్‌చల్ చేస్తున్నారు.వీరి పరిస్థితి ఇలా ఉండగా రమేష్‌రెడ్డికే టికెట్ కేటాయిస్తూ అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందంటూ ఆయన అభిమానులు సంబురాలు జరుపుకున్నారు.ఇదిగాక పట్టణంలో బాణాసంచా కాల్చి సందడి చేశారు. సర్వేల ఆధారంతో పాటు రేవంత్‌రెడ్డి కోటాలో టికెట్ తనదే అనే పూర్తి భరోసాతో రమేష్‌రెడ్డి ఉన్నారు.కాగా సీనియార్టీ ప్రకారం దామోదర్‌రెడ్డికే టికెట్ వస్తుందని ఆయన అభిమానులు నియోజకవర్గంలో వైరల్ చేస్తున్నారు. ఈ రకంగా నియోజకవర్గంలో ఇరువర్గాల వాదోపవాదాలతో పాటు సోషల్ మీడియాలో ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకుంటూ దుమారం రేపుతున్నారు. ఈ క్రమంలో రేవంత్‌రెడ్డి సూచన మేరకు రాహుల్‌గాంధీ సూర్యాపేట టికెట్‌ను రమేష్‌రెడ్డికి కేటాయించినట్టుగా మరోమారు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.ఇది అవాస్తవమని టికెట్ల కేటాయింపు జరగలేదని దసరా పండుగ తర్వాత టికెట్ల ప్రకటన ఉంటుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ సోషల్ మీడియాలో ప్రకటన విడుదల చేశారు.ప్రస్తుతం సోషల్ మీడియాలో దామోదర్‌రెడ్డి, రమేష్ రెడ్డిల మధ్య టికెట్ పోరు నడుస్తుంది.ఈ క్రమంలో పత్రికలో వచ్చిన జాబితాతో పాటు సోషల్ మీడియాలో వేర్వేరుగా వచ్చిన జాబితాలతో కార్యకర్తలలో అయోమయం నెలకొంది. గతంలో 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కూడా ఇదే తరహాలో పత్రికలలో సోషల్ మీడియాలో జాబితా వైరల్ అయిన సందర్భంలో ఆనాడు టీపీసీసీ అధ్యక్షులుగా ఉన్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పందించి ఫేక్



జాబితాను ఖండించిన విషయం విధితమే. కాగా ప్రస్తుతం సోషల్ మీడియాలలో చక్కర్లు కొడుతున్న జాబితాపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఢిల్లీలో స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారికంగా అభ్యర్థుల లిస్ట్ ప్రకటించేవరకు 119 నియోజకవర్గాలలో 6 గ్యారంటీలే మా అభ్యర్థులని...ఎలాంటి వదంతులు నమ్మవద్దని కార్యకర్తలు ఆందోళన చెందవద్దని సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా టిక్కెట్ కోసం దామన్న, రమేష్ రెడ్డి లు ఢిల్లీలో మకాం వేశారు.ఇందులో భాగంగా దామోదర్‌రెడ్డి నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నివాసంలో ఉండగా...రమేష్‌రెడ్డి భువనగిరి యంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇంట్లో ఉంటూ తమ తమ ప్రయత్నాలు చేస్తూ వచ్చారు.ఇక రమేష్‌రెడ్డి మంగళవారం సూర్యాపేటకు బయల్దేరగా దామన్న బుధవారం లేక గురువారం హైదరాబాద్‌కు వచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో అగ్ర నేతల బస్సు యాత్రలు ఉన్న నేపథ్యంలో అభ్యర్థుల జాబితా మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. దసరా పండుగ తర్వాత జాబితా ప్రకటన ఉంటుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

రండి.. కలిసి పని చేద్దాం.. కాంగ్రెస్ జెండాను ఎగరేద్దాం

- నకిరేకల్ లో విధ్వంసం తప్ప అభివృద్ధి శూన్యం
- లా అండ్ ఆర్డర్ ను రక్షించింది నేనే
- ఐదేండ్ల క్రితం మంజూరైనా.. నేటికీ ప్రారంభం కానీ పనులు
- వేముల వీరేశంతో నవతెలంగాణ ముఖాముఖి



నవతెలంగాణ-నకిరేకల్

మాజీ ఎమ్మెల్యే, ఉద్దీపన చైర్మెన్ వేముల వీరేశం ఇటీవల కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. టికెట్ నాదే... గెలుపు నాదే... అని ధీమాతో ఉన్న వీరేశంతో నవ తెలంగాణ నకిరేకల్ ప్రతినిధి వై. శాంతి కుమార్ ముఖాముఖి ఇంటర్వ్యూ...

ప్రశ్న : కాంగ్రెస్ పార్టీ పాత క్యాడర్ తో కొత్త క్యాడర్ ను ఎలా సమన్వయం చేసుకుంటారు.

కాంగ్రెస్ పార్టీలో ఉన్న క్యాడర్ అయినా, నా వద్ద ఉన్న క్యాడర్ అయినా నియోజకవర్గంలో గెలవాలనే కసితో ఉన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్నా గ్రామ కమిటీలు, మండల కమిటీలతోనే పనిచేస్తాం. వారిని సమన్వయం చేసుకుంటూ పనిచేస్తాం.

ప్రశ్న : కొంతమంది ఆశావాహులు పాత క్యాడర్‌ను పక్కన పెడతారన్న ప్రచారం చేస్తున్నారు. దీనిపై మీ కామెంట్

కాంగ్రెస్ పార్టీలో ఎక్కువమంది టికెట్ కోసం పోటీ పడటం సహజం. 2014, 2018 లో కూడా ఇదే పరిస్థితి ఉంది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎవరికీ టికెట్ కేటాయిస్తే వారి గెలుపు కోసం పనిచేస్తున్న పరిస్థితి ఉంది. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి కొత్త, పాత తేడా లేకుండా సమన్వయంతో వెళ్తాం. ఏదైనా విషయంలో పాత క్యాడర్ అడ్జస్ట్ కాకపోతే నా వెంట వచ్చిన క్యాడర్ అడ్జస్ట్ అవుతుందే తప్ప పాత క్యాడర్‌ను ఎటువంటి ఇబ్బంది పెట్టం.

ప్రశ్న : ఆశావాహులు టికెట్ తమకే వస్తుందని ధీమాతో ఉన్నారు. దీనిపై మీ స్పందన

ఆశావాహులు టికెట్ కోసం ప్రయత్నం చేసుకోవచ్చు. ఈ విషయంలో పార్టీ అధిష్టానం, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడతారు.

వీరేశం ను గెలిపిస్తే రౌడీయిజం పెరుగుతుందని ప్రచారం జరుగుతుంది. దీనిపై మీ కామెంట్

రౌడీయిజం ఎప్పుడు పెరిగిందో ప్రజలకు తెలుసు. రౌడీలను, రౌడీయిజాన్ని కంట్రోల్ చేసింది నేను. లా అండ్ ఆర్డర్ ను కాపాడింది నేను. అందరికీ స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించాను. నియోజకవర్గం లోని ఒక్కొక్క పోలీస్ స్టేషన్ ను ముగ్గురు, నలుగురు వ్యక్తులు గుత్త పట్టుకోవడంతో సామాన్యులకు న్యాయం జరిగే పరిస్థితి లేదు. నియోజకవర్గంలో మాజీ ప్రజా ప్రతినిధులు ఎవరైనా ధైర్యంగా పోలీస్ స్టేషన్ కు వెళ్లే పరిస్థితి ఉందా ఒకవేళ వెళ్లాలనుకుంటే స్టేషన్ ను గుత్తా పట్టిన వారిని కలవాల్సిందే. ఆడలేక మద్దెల ఓటమి అన్నట్లు అభివృద్ధి చేసిన దాని గురించి ప్రస్తావించి ఓట్లు అడగాలే తప్ప ఇంకొకరి మీద బట్ట కాల్చి వేయడం కరెక్ట్ కాదు.

ప్రశ్న : నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పై..

అభివృద్ధా (నవ్వుతూ) అన్ని నియోజకవర్గాలకు వంద పడకల ఆసుపత్రి వచ్చింది. నకిరేకల్ కు వచ్చింది. పూర్తికావడానికి ఏడాది పడుతుంది. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పరిస్థితి ప్రజలకు తెలియంది కాదు. బ్రాహ్మణ వెల్లంల లో 150 ఇండ్లు, ఔరవాణి 100 ఇండ్లు, గుండ్రంపల్లి, వట్టిమర్తి, ఐటిపాములలో అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తిచేసి ప్రజలకు ఎందుకు పంపిణీ చేయలేదు. చిట్యాల లో 200 ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశాను. 2018లో ఐటి పాముల లిఫ్టుకు శాంక్షన్ ఆర్డర్ తీసుకొచ్చాను. ఐదేళ్లు గడిచిన మళ్లీ శంకుస్థాపన చేశారు. పనులు ఎందుకు ప్రారంభించలేదు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టుకు భూసేకరణ ఎందుకు చేయలేదు. పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి పల్లి కాలువలకు సంబంధించి చివరి వరకు ఎందుకు నీరు ఇవ్వలేదు. గంధ మల్ల బస్వాపూర్ ఎందుకు పూర్తి చేయలేదు. సిసి రోడ్లు, డ్రైనేజీలు గ్రామపంచాయతీ, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించారు. అన్ని పట్టణాల్లో చెట్లు నరికి, గోడలు కూలగొట్టడమే తప్ప అభివృద్ధి ఎక్కడ ఉంది. నకిరేకల్ లోని దండకుంట చెరువులో నిర్మాణాలకు ఏ ప్రాతిపదికగా అనుమతించారు. ప్రభుత్వ చెరువులను కబ్జా చేసి విధ్వంసం చేయడం అభివృద్ధా.. మీరే ఆలోచించండి.

మీరు ఎమ్మెల్యేగా గెలిస్తే బీఆర్ఎస్ లోకి పోతారని గుసగుసలు వినబడుతున్నాయి. వీటిపై మీ కామెంట్

ఇది కూడా అధికార పార్టీ చేస్తున్న దుష్ప్రచారమే. బిఆర్ఎస్ లో ఉండాలనుకుంటే కార్పొరేషన్ పదవి ఇచ్చి క్యాబినెట్ హోదా కల్పిస్తామన్నారు. ఎమ్మెల్సీ ఇస్తామన్నారు. నాకు ఏదీ వద్దని బయటకు వచ్చా. పిడికెడు ఆత్మగౌరవం, ఆత్మ అభిమానం కోసం నిలబడే వ్యక్తిని నేను. ఈ ప్రాంత ప్రజల బిడ్డను. పదవుల కోసమో, డబ్బు కోసమో లాలూచీపడే వ్యక్తిని కాదు. ఈ ప్రాంత ప్రజలే నాకు అధిష్టానం. వారి ఆలోచనలకు, అభిప్రాయాలకు అనుగుణంగా పనిచేస్తా. వారి కోరిక మేరకే కాంగ్రెస్ పార్టీలో చేరాను. వారి కోసమే పని చేస్తాను. ఆ పార్టీలోనే కొనసాగుతాను.

ప్రశ్న : అభివృద్ధి చేశాం గెలుపు మాదే అని అధికార పార్టీ అంటుంది. దీనిపై మీ కామెంట్

అనుకోనివ్వండి. అభివృద్ధి పేరుతో అధికార పార్టీ అభ్యర్థి ప్రచారానికి వెళ్లమనండి. మేము ఆరు గ్యారెంటీలు, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని కోరుతాం. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అభివృద్ధి జరుగుతుందని చెబుతాం. మా ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తాం. ప్రజలను మమ్మల్ని విశ్వసిస్తే గెలిపిస్తారు.

ప్రశ్న : కాంగ్రెస్ పార్టీలో చేరిన మీ ప్రభావం ఉమ్మడి జిల్లాపై ఏమైనా ఉంటుందా

పార్టీ నన్ను ఎలా ఉపయోగించుకుంటే అలా ఉపయోగపడతా. ఉమ్మడి జిల్లాలో నాలాగా బాధపడుతున్న వారికి నేను చేసే విజ్ఞప్తి ఒక్కటే. గౌరవం లేని చోట ఉండాల్సిన అవసరం లేదు. తెలంగాణ ఇస్తే కాంగ్రెస్ పార్టీ రెండు రాష్ట్రాలలో కనుమరుగైపోతుందని తెలిసిన సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చింది. ఆమె రుణం తీర్చుకోవాలి. ఇబ్బంది పడుతున్న వారు కాంగ్రెస్ కు రండి. మీకేమైనా ఇబ్బందులు ఉంటే నేను మాట్లాడి సమన్వయం చేస్తాను. దుర్మార్గంగా, నియంతృత్వంగా ఒంటెద్దు పోకడలు పోతున్న ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. నీళ్లు, నిధులు, నియామకలతో సాధించుకున్న తెలంగాణలో కనీసం పరీక్షలు సక్రమంగా నిర్వహించలేని దుస్థితిలో ఈ పాలకులు ఉన్నారు. ఇవన్నీ ఆలోచించి ప్రజలు ఓటు వేయాలని కోరారు.

ప్రశ్న : నియోజకవర్గ ప్రజలకు మీరచ్చే సందేశం ఏమిటి?

నియోజకవర్గంలో ఐదేండ్లలో అభివృద్ధి లేదు విధ్వంసం తప్ప. విద్య , వైద్యం పట్ల విజన్ లేదు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విజన్ లేదు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇండస్ట్రియల్ పార్క్, డ్రై పోర్టును అనౌన్స్ చేశారు. వెలిమినేడు పక్కన ఉన్న రాంకీ భూములు తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుందని ఆశించాను. కానీ ఆ భూములకు వెంచర్ చేసుకునేందుకు అనుమతిచ్చారు. దీంతో ఇండస్ట్రియల్ పార్కు, డ్రై పోర్ట్ గాలికి ఎగిరిపోయాయి. ప్రజలు ఇలాంటి విషయాలు ఆలోచించి స్పష్టత లేని అనాలోచిత విధానాలతో పాలన చేస్తున్న వ్యక్తికి ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలి.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్ టీ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి రూరల్



ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి నోడల్ టీమ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలకు సంబంధించిన ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్, వీడియో సర్వైలెన్స్, వీడియో వ్యూయింగ్, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్, అకౌంటింగ్ టీమ్, ఎంసీఎంసీ, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ తదితర టీముల అధికారులకు ఎన్నికల విధుల పట్ల జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరికి ఎన్నికలలో పాల్గొనేందుకు సమాన అవకాశాలు కల్పించేందుకు భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రవేశపెట్టిందని, దీనిని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేసేందుకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నియమావళిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ప్రతి సెక్టార్ అధికారికి, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు, స్టాటిక్ సర్వేలెన్సు బృందాలకు వారికి కేటాయించిన విధులు, నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించే సమయంలో ముందస్తుగా ఆధారాలు సేకరించాలని, రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ప్రజల నుంచి 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి- విజల్ యాప్ ద్వారా ఫిర్యాదులు వస్తాయని, వాటికి నిర్దేశిత సమయంలో వెంటనే స్పందించాలని అన్నారు. సి - విజల్ యాప్ లో వచ్చిన ఫిర్యాదులను 100 నిమిషాల గడువు లోపు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలపై అవకాశం అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ భాస్కరరావు, భువనగిరి ఆర్డీవో అమరేందర్, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, ఎన్నికల విభాగాల అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌తో రైతుల్లో అయోమయం

నేరేడుచర్ల:తెలంగాణ రాష్ట్రంలో నేటి నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో రుణమాఫీ పొందలేని రైతులు ఆందోళనకు గురవుతున్నారు ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకువచ్చిన రైతు రుణమాఫీ రైతులందరికీ జరగలేదని రైతులు వివిధ బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు వివిధ కారణాలతో రైతు రుణమాఫీ పొందలేని రైతులు రాష్ట్రంలో ఎన్నికల కోడ్ రావడంతో రుణమాఫీ ఆగిపోతుందేమోనని ఆందోళన చెందుతున్నారు.ప్రస్తుత తరుణంలో భూగర్భ జలాలు ఎండిపోయి సరైన వర్షాలు లేక వర్షాభావ పరిస్థితిలో బోర్లని బావులను నమ్ముకుని ఎంతోకొంత భూమిని సాగు చేస్తే నీరు లేక భూమి బీటలుగా మారుతుందన్నారు.మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన యువ రైతు అలవాల. శ్రీధర్. ఒకవైపు నీరు లేక పొలం ఎండి పోతుంటే మరోవైపు రుణమాఫీ జరగక రైతుల పరిస్థితి నానాటికి దిగజారి పోతుందన్నారు. మండలంలోని సుమారు 600 మందికి పైగా రైతులకు రుణమాఫీ జరగలేదన్నారు. ప్రతిరోజు బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నారు. స్థానిక ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకు, ఇతర బ్యాంకుల పరిధిలో సుమారు 600 మంది రైతులకు రైతు రుణమాఫీ జరగలేదన్నారు.

త్వరలో రుణమాఫీ వస్తుంది: ఏఓ ప్రీతంకుమార్

మండలంలోని కొంతమంది రైతులకు రుణమాఫీ జరగలేదన్న మాట వాస్తవమే.ప్రస్తుతం వారికి హైదరాబాద్‌లోని ట్రెజరీ ఆఫీస్ నుండే ప్రాసెస్ జరుగుతుంది.రైతులకు త్వరలోనే రైతు ఖాతాలోకి రుణమాఫీ వస్తుంది.గతంలో క్రాఫ్‌లోన్ మాత్రమే ఉన్నవారికి వెంటనే రుణమాఫీ జరిగింది.గోల్డ్ లోను, ఇతర లోన్లు ఉన్న వారికి రెండేసి ఖాతాలు ఉన్నందున కొంత ఆలస్యమైంది.

రూ.5.50 లక్షల నగదు స్వాధీనం



- సీజ్ చేసిన మిర్యాలగూడ ఆర్ఓ చెన్నయ్య


మిర్యాలగూడ : ఎన్నికల కోడ్ అమలవుతున్న నేపథ్యంలో మంగళవారం పోలీసులు స్వాధీనం చేసుకున్న రూ. 5.50లక్షల నగదు ను మిర్యాలగూడ ఎన్నికల అధికారి బీ. చెన్నయ్య సీజ్ చేశారు. వివరాలు పరిశీలిస్తే పట్టణంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా శ్రీనివాస రంగా రావు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా 3.50 లక్షల నగదును వన్ టౌన్ సీఐ రాఘవేంద్ర స్వాధీనం చేసుకున్నారు. అదేవిదంగా వాడపల్లి ఎస్సై వాహన తనిఖీల్లో కోటేశ్వరరావు అనే వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారం లేని రూ. 2లక్షల నగదు పట్టుబడింది. పట్టుబడిన నగదు ను ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి చెన్నయ్య కు అప్పగించగా నగదును సీజ్ చేశారు.



రూ.30 లక్షల నగదు పట్టివేత

నవతెలంగాణ -హాలియా

అనుముల మండల కేంద్రంలోని హాలియా పాత ఐటీ సమీపంలో వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఆర్టీసీ బస్సులో 30 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. దేవరకొండ కు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో 30 లక్షల రూపాయలు ఎన్నికల కోడ్ విరుద్ధంగా తీసుకువెళ్లడంతో సీజ్ చేసినట్లు హాలియా సబ్ ఇన్స్పెక్టర్ శోభన్ బాబు తెలిపారు.



ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే కఠినచర్యలు

- సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం

నవతెలంగాణ-అర్వపల్లి

ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం హెచ్చరించారు.మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో నాగారం, తుంగతుర్తి రెండు సర్కిళ్ల సీఐలు ఎస్ఐలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రూ. 50 వేలకు మించి నగదును తీసుకెళ్ల రాదన్నారు.అందుకు సంబంధించిన ఆధారాలను చూపించాలన్నారు.లేనిపక్షంలో సీజ్ చేస్తామన్నారు.తుంగతుర్తి నియోజకవర్గంలో 55 ప్రాంతాలు, 106 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకమైనవని గుర్తించామన్నారు. జిల్లాలో చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో నాగారం, తుంగతుర్తి సీఐలు శివశంకర్,మురారి, ఎస్సైలు అంజిరెడ్డి, ప్రవీణ్,ప్రసాద్, సైదులు, నరేష్, రవీందర్‌నాయక్ పాల్గొన్నారు.

మునుగోడులో వందశాతం టికెట్ కాంగ్రెస్‌దే

- మండల అధ్యక్షుడు ముద్దం నరసింహ గౌడ్



మర్రిగూడ:సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను చూసి కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళన చెందవద్దని వందకు వందశాతం మునుగోడు బరిలో కాంగ్రెస్ అభ్యర్థే ఉంటాడని మండల అధ్యక్షుడు ముద్దం నరసింహ గౌడ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని గుమ్మ కొండ ఫంక్షన్ లో ఆయన అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రోజురోజుకు మునుగోడులో కాంగ్రెస్ కు పెరుగుతున్న ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక కొంతమంది,కొన్ని పార్టీల నాయకులు చేస్తున్న కుట్రపూరితమైన చర్య అన్నారు.మునుగోడు గడ్డ కాంగ్రెస్ అడ్డా అని రానున్న ఎన్నికల్లో మునుగోడు లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే అని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వెన్నమనేని సుధాకర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం జైపాల్ రెడ్డి, గుమ్మకొండ రఘునందన్,నర్సిరెడ్డి, అశోక్ రెడ్డి, మాధగోని సత్తయ్య, కొట్టం శ్రీనివాస్,యాదయ్య, శంకర్, సుదర్శన్ రెడ్డి, బండ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.